# మేడే పర్వదినాన్న మిన్నంటిన అరుణ పతాక రెపరెపలు

## కార్మికుల భవిష్యత్తు అగమ్యగోచరం...

### సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి జేవీఎస్ఎన్

విశాలాంధ్ర-విశాఖ : పరిశ్రమల్లో పనిచేస్తున్న కార్మికుల పరిస్థితి అగమ్యగోచరంగా ఉందని సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి, విశాఖపట్నం హార్బర్ అండ్ పోర్టు వర్కర్స్ యూనియన్ గౌరవ అధ్యక్షులు జె వి సత్యనారాయణ మూర్తి విమర్శించారు. మేడే సందర్భంగా యూనియన్ కార్యాలయంలో ఏఐటీయూసీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీజేపీ పాలనలో కార్మికుల ఉద్యోగ భద్రతకు ముప్పు ఏర్పడిందని అన్నారు. ముఖ్యంగా ప్రభుత్వ రంగంలో కొనసాగుతున్న పరిశ్రమలను నష్టాల పేరుతో ప్రైవేటీకరణ చేయాలని చూస్తున్నారని అన్నారు. ఇప్పటికే విశాఖ పోర్టులో పలుబెర్త్ లను ప్రైవేటుపరం చేశారని చెప్పారు. పోర్టుకు సంబంధించిన విలువైన స్థలాలను కారుచౌకగా ప్రైవేటువారికి ధారాదత్తం చేయడానికి చూస్తున్నారని విమర్శించారు. మోడీ అధికారంలోకి వచ్చిన తరువాత దేశ ఆర్థిక పరిస్థితి పడిపోయిందని, విశాఖపట్నం హార్బర్ అండ్ పోర్టు వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి బి.సిహేచ్. మసేన్ మాట్లాడుతూ విశాఖ పోర్టు స్థలాలను నేడు ప్రైవేటుపరం చేయడానికి ప్రయత్నాలు చేస్తోందని అన్నారు. కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి ఎం పైడిరాజు, యూనియన్ నేతలు సీహెచ్ సత్తిరాజు, పి ఎ బాబు, ఆర్ రమణ బాబు, యు పోతన్న, వి నరసింగరావు,ఎం కోటి, జె ఎస్ డి ప్రసాద్, సీహెచ్ వి మోహన్, కె ఎస్ వి ఎ సురేష్, కె సత్యానంద్, వైఎస్ ప్రకాశరావు, శ్యామల రావు తదితరులు పాల్గొన్నారు.

## శ్రామిక వర్గ హక్కులకై సీపీఐ నిరంతర పోరు : స్టాలిన్



గాజువాక/పెదగంట్యాడ: శ్రామిక వర్గ హక్కుల కోసం సీపీఐ అవిశ్రాంత పోరు సాగిస్తుందని సీపీఐ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ సభ్యులు ఏజె స్టాలిన్ అన్నారు. మేడే దినోత్సవ వేడుకలు గాజువాక, పెదగంట్యాడలలో సోమవారం ఘనంగా జరిగాయి. పెదగంట్యాడ పోతిన సన్యాసిరావు భవన్ వద్ద స్టాలిన్ అరుణపతాకాన్ని ఎగురవేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కార్మికుల హక్కులకై సీపీఐ నిరంతరం పోరాటం సాగిస్తుందని, కార్మికవర్గ ప్రజలంతా సీపీఐకి అండగా నిలవాలని పిలుపునిచ్చారు. నాటి పోరాట ఫలితమే నేటి కార్మికవర్గానికి స్ఫూర్తి దాయకమని అన్నారు. గంగవరం, కొత్త గాజువాక మార్కెట్, చిన గంట్యాడ, మునిసిపల్ కార్యాలయాల వద్ద సీపీఐ నేతలు ఎర్ర జెండాలను ఎగురవేశారు. కార్యక్రమాలలో సీపీఐ గాజువాక నియోజక వర్గ కార్యదర్శి కసిరెడ్డి సత్యనారాయణ, జె.రామకృష్ణ, యేల్లేటి శ్రీనివాస్, జి ఆనంద్, పల్లెటి పోలయ్య, అప్పారి విష్ణుమూర్తి, కె.అచ్యుతరావు, పి.దుర్గారావు, కె.పోతన్న, ఏంపడ గోవిందరెడ్డి, దర్మాల అప్పలరెడ్డి, జి రవి, పైడిరెడ్డి, వై గణేష్, సోమేష్, మాధవ రావు, కృష్ణ, గడ్డెన్న, కర్రి వేంకటేశ్వరరావు, ఎం.రామారావు, తాతారావు, శేఖర్, దొడ్డి మల్లేశ్వరరావు, పిల్లా సూర్యపద్మ పాల్గొన్నారు.





విశాఖ : కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న కార్మిక, కర్షక వ్యతిరేక విధానాలకు నిరసనగా మేడే పోరాట స్ఫూర్తితో పోరాటాలకు సన్నద్ధం కావాలని సీపీఐ జిల్లా కార్యదర్శి ఎం పైడిరాజు పిలుపునిచ్చారు. మేడే సందర్భంగా విశాలాంధ్ర బుక్‌హౌస్ వద్ద సీపీఐ పతాకాన్ని ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పైడిరాజు మాట్లాడుతూ మేడే విశిష్టతను వివరించారు. నేడు అధికారంలో ఉన్న పాలకులకు ప్రజల అభివృద్ధి ఏమి పట్టనట్టు వ్యవహరిస్తున్నారని అన్నారు. కార్యక్రమంలో బుక్‌హౌస్ మేనేజర్ పి ఎ రాజు, నేతలు మూర్తి, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

అనకాపల్లి: కార్మికుల సమస్యలు పరిష్కారం కోసం మేడే స్ఫూర్తితో పోరాటాలకు సిద్ధం కావాలని సీపీఐ జిల్లా కార్యదర్శి

బాలేపల్లి వెంకట రమణ అన్నారు. అనకాపల్లి జిల్లా కేంద్రంలో మేడే సందర్భంగా సిపిఐ కార్యాలయం వద్ద సీపీఐ జిల్లా కార్యదర్శి బాలేపల్లి అరుణ పతాకాన్ని ఆవిష్కరించారు. ఆయనతో పాటు జిల్లా సహాయ కార్యదర్శి రాజాన దొరబాబు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బాలేపల్లి మేడే ఆవశ్యకతను వివరించారు. అనకాపల్లిలో సిపిఐ, ఎఐటియుసి ఆధ్వర్యంలో ఏఐటియుసి జిల్లా కన్వీనర్ వైఎస్ భద్రం ఆధ్వర్యంలో కొత్తూరు పంచాయతీ ఆఫీస్ వద్ద ఆర్టీసీ కాంప్లెక్స్, గుండాల జంక్షన్, రైల్వే స్టేషన్ జంక్షన్, గాంధీచౌక్ సెంట్రల్ లో అరుణ పతాకల ఆవిష్కరణ జరిగింది. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి బాలేపల్లి వెంకటరమణ, ఏఐటియుసి జిల్లా కన్వీనర్ వైఎస్ భద్రం, కో కన్వీనర్ కోన లక్ష్మణ, ఏఐటీయూసీ నాయకులు శ్రీరామదాసు అబ్బులు, తాకాసివెంకటేశ్వరరావు, కోరుబిల్లి శంకర్రావు,ఆటో వర్గన్ యూనియన్ నాయకులు సైదులు, రాంబాబు, జగదీష్, పంచాయతీ వర్కర్స్ నాయకులు నాయుడు, ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు బివిఎస్ నారాయణ, అల్యూమినియం వర్కర్స్ నాయకులు ప్రసాద్, నీలకంఠ సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు. అనకాపల్లి మండలం మామిడిపాలెం గ్రామంలో సిపిఐ మండల కార్యదర్శి చెల్లూరినాగరాజు ఆధ్వర్యంలో జెండా ఎగురవేశారు. కార్యక్రమంలో చింతలపూడి రాము, పనగంటి రాజారావు, చెల్లూరు తాతారావు, సింహాచలం పాల్గొన్నారు. అనకాపల్లి గాంధీచౌక్ సెంటర్లో అల్యూమినియం వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో మేడే ఉత్సవాలు జరిగాయి. కార్యక్రమంలో అధ్యక్ష కార్యదర్శులు నీలకంఠ శ్యామ్, పెంటకోట నూక ప్రసాద్ (అగ్గి రాముడు), ఉపాధ్యక్షులు సుబ్రమణ్యం, సహాయ కార్యదర్శి శ్యామ్, కోశాధికారి కొండూరు గిరిబాబు పాల్గొన్నారు,





నర్సీపట్నం: నర్సీపట్నంలో మేడే వేడుకలు ఘనంగా నిర్వ హించారు. సిపిఐ జిల్లా కార్యదర్శి బాలేపల్లి వెంకట రమణ పార్టీ జెండాను ఆవష్కరించి కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను వివరించారు. బీజేపీని గద్దెదించడం ద్వారా ఈదేశాన్ని రక్షించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి వి.రామునాయుడు, నర్సీపట్నం మండల కార్యదర్శి జి.గురుబాబు, జిల్లా కార్యవర్గ సభ్యులు డిసిహెచ్ క్రాంతి, నర్సీపట్నం రూరల్ కార్యదర్శి శ్రీరామమ్మూర్తి, నర్సీపట్నం కౌన్సిల్ మెంబర్ రాంబాబు తదితరులు పాల్గొన్నారు.నర్సీపట్నం మండలం గబ్బడ గ్రామంలో శ్రీ వినాయక భవన నిర్మాణ కార్మిక సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సంఘ అధ్యక్షుడు అల్లు తాతయ్యలు ఏఐటియూసి జండా ఆవిష్కరించారు. అలాగే గబ్బడ గ్రామంలో మేడే ఉత్సవాలు జరిగాయి సీనియర్ నాయ కులు మాదిరెడ్డి రాజబాబు జెండా ఆవిష్కరించారు.



పాడేరు: కేంద్ర, రాష్ట్ర వినాశకర విధానాల్ని వ్యతిరేకస్తూ మేడే స్ఫూర్తితో ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలని సిపిఐ జిల్లా కార్యదర్శి పొటిక సత్యనారాయణ కార్మికులకు పిలునిచ్చారు. అల్లూరి సీతారామరాజు జిల్లా సిపిఐ కార్యాలయంలో మేడే ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సిపిఐ పాడేరు మండల కార్యదర్శి కూడ రాధాకృష్ణ అధ్యక్షత వహించారు. ముందుగా జిల్లా కార్యదర్శి సత్యనారాయణ జెండా ఆవిష్కరించారు. కార్యక్రమంలో సత్యనారాయణ, సిపిఐజిల్లా సమితి సభ్యులు డి బిమలమ్మ, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు సింహాచలం జిల్లా సమితి సభ్యులు సింహాద్రి, లక్ష్మణరావు, చంటిబాబు లక్ష్మణ్, కే రవిప్రసాద్, ఏం చంటిబాబు కే వెంకటరావు కే సంతోష్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

కూర్మన్నపాలెం: స్టీల్ ఏఐటీయుసి ఆధ్వర్యంలో ఉక్కు నగరం లో స్టీల్‌ప్లాంట్ గుర్తింపు యూనియన్ ప్రధాన కార్యదర్శి డి ఆదినారాయణ మేడే జెండాను ఆవిష్కరించారు. మేడే ఒక విశిష్టతను కార్మికుల వివరించారు. కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షులు కె ఎస్ ఎన్ రావు, రామకృష్ణ, రాజబాబు డొక్కా నర్సింగరావు వివిధ విభాగాల అధ్యక్ష కార్యదర్శులు అధికసంఖ్యలో పాల్గొన్నారు. స్టీల్ సిఐటీయు ఆధ్వర్యంలో ఎల్ అండ్ డి సీ మేడే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. యూనియన్ గౌరవాధ్యక్షులు జె. అయోధ్యరామ్ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షులు వైటిదాస్ యు రామస్వామి, ఎన్ రామారావు అధిక సంఖ్యలో కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

నర్సీపట్నం: స్థానిక ఆర్టీసీ డిపో ప్రాంగణంలో ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ కార్యాలయం వద్ద యూనియన్ జిల్లా అధ్యక్షులు డిఎల్ రాజు అధ్యక్షతన మేడే దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డిపో సీనియర్ నాయకులు, ఈయూ జోనల్ సహాయ కార్యదర్శి వై. రామం హాజరై జెండా ఆవిష్కరించి కార్మిక చట్టాలు తెలియజేశారు. విశిష్ట అతిథి ఏఐటీయూసీ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ ఎల్వి రమణ, ఎల్ఐసి యూనియన్ నాయకులు పడాల్, డిపో సెక్రటరీ బి.శ్రీనివాస్, జిల్లా వైస్ ప్రెసిడెంట్, గ్యారేజ్ అధ్యక్ష కార్యదర్శులు, ముఖ్య కార్యకర్తలు, అధిక సంఖ్యలో ఉద్యోగులు పాల్గొన్నారు. మేడే సందర్భంగా వేరే అసోసియేషన్ నుండి నలుగురు సభ్యులు ఎంప్లాయిస్ యూనియన్ సభ్యత్వం తీసుకున్నారు.



విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం: మే డే సందర్భంగా విశాఖలో ఏఐటియుసి రాష్ట్ర కార్యదర్శి పడాల రమణ ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. మేడే సందర్భంగా ఇసుకతోట సీతమ్మధార మద్దిలపాలెం హెచ్ బి కాలనీలో యూనియన్ పతాకాలను ఆవిష్కరించి, రామా టాకీస్ ఆశీర్వాదం మీదుగా జీవీఎంసీ ప్రధాన కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం, పరంజి వర్కర్స్ సెంట్రింగ్ వర్కర్స్, ఆర్టీసీ, కళాసి, మున్సిపల్ యూనియన్ జిల్లా నాయకులు సాయిబాబా, జి సతీష్, మురళి, వినోద్, కోటాన ఆనంద్, అడ్డూరి శంకర్, కొర్రాయి వాసు, పి.సాయి, వైయస్ మూర్తి, బి.రమణ, బి ప్రతాప్, ఎస్ మధు పాల్గొన్నారు.



ఆంధ్రప్రదేశ్ వీధి విక్రయ దారుల కార్మిక ఫెడరేషం (ఏఐటీయూసీ) ఆధ్వర్యంలో వైయస్సార్ సెంట్రల్ పార్క్ గాంధీ విగ్రహం వద్ద మేడే సందర్భంగా ఎర్ర జెండాను అ సంఘ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తెద్దు వెంకటేశ్వరరావు ఆవిష్కరించారు. కార్యక్రమంలో రాష్ట్ర వీధివిక్రయదారుల కార్మిక ఫెడరేషన్ జిల్లా కన్వీనర్ చింతపల్లి పద్మరాజు, జిల్లా కో కన్వీనర్ భీంపల్లి రాము, బి బుజ్జి, గణపతి, రాష్ట్ర వీధివిక్రయదారుల కార్మిక ఫెడరేషన్ కార్యకర్తలు స్థానిక సంఘ నాయకులు శ్రీ సంపత్ వినాయక ఫుట్ పాత్ చిల్లర వ్యాపారస్తుల సంక్షేమ సంఘం నాయకులు నరసింహమూర్తి నాయకులు శ్రీను, సుంకర్ నాగేశ్వరరావు, దొడ్డ అప్పారావు, గంది శ్రీనివాసరావు, దమ్ము అప్పారావు, నంగిని శ్రీను, నైన్ అప్ ప్రసాద్ ఆనంద్ తదితరులు వీధి విక్రయదారులు పాల్గొన్నారు.

చింతూరు : మే డే సందర్భంగా చింతూరు ప్రధాన కూడలిలో ఉన్న సిపిఐ జెండాదిమ్మ వద్ద ఎర్రజెండాను సిపిఐ నాయకులు ఎస్ కే రంజాన్ ఆవిష్కరించారు. అలాగే ఏఐటియూసి జెండాను కళాభవన తాపీ నిర్మాణ సంఘం ఆధ్వర్యంలో ఏఐటీయూసీ నాయకులు చల్లా రామయ్య జెండాను ఎగురవేశారు. కార్యక్రమంలో జిల్లా కృష్ణ హరి, రామారావు, ఏసు, పిరాజు, పి సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.



కొమ్మాది: మేడే సందర్భంగా సోమవారం మధురవాడలోని సిపిఐ ఆఫీసు వద్ద పార్టీ ఏరియా కార్యదర్శి వాండ్రాసి సత్యనారాయణ జెండా ఎగరవేసారు. నగరంపాలెం ఎం.సంధ్య కుమారి, శివశక్తి నగర్ కేశవయ్య, పాత మధురవాడ కె కుమార్ మల్లయ్యపాలెం త్రినాథ్, హై స్కూల్ వద్ద ముఠా కార్మికులు మేస్త్రీ ఎమ్.బంగారయ్య కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజావ్యతిరేక విధానాలను నిరసిస్తూ నినాదాలు చేశారు. కార్యక్రమంలో సీపీఐ నాయకులు ఎంఎ భేగం, పి కాంతమ్మ, రాము, అప్పలరాజు, సోమరులు, అప్పన్న, రాంబాబు ముఠా కార్మికులు పాల్గొన్నారు.

కే కోటపాడు: మే డే కార్మిక దినోత్సవ సందర్భంగా కే కోటపాడు, పాతవలస, సూదివలస, మర్రివలస, దాలివలస, రింతాడ

గ్రామాల్లో మేడే సంబరాలు జరుపుకున్నారు. ఈ సంద ర్భంగా సిపిఐ మండల కార్య దర్శి గొర్లె దేవుడుబాబు మాట్లాడారు. సిఐటియు ఆధ్వర్యంలో కే కోటపాడు ఆనందపురం గ్రామాల్లో సిపిఎం కార్యకర్తలు ర్యాలీ నిర్వహించారు. కార్యక్ర మంలో సిపిఐ సీనియర్ నాయకులు వేచలపు కాసుబాబు, పొంతపల్లి రామారావు, ఇల్లాకు రాము, రెడ్డి అప్పలనాయుడు, సీముసిరి రామునాయుడు, గండి నాయనబాబు, ఎర్రదేవుడు పాల్గొన్నారు.

కశింకోట: ప్రపంచ కార్మిక దినోత్సవం మేడే ఉత్సవాన్ని కశింకోట మండలంలో ఎఐటియుసి జిల్లా నేత దొరబాబు ఆధ్వర్యంలో ఘనంగా జరి పారు. మండల కేంద్రంలో అరుణ పతాకాన్ని దొరబాబు ఎగర వేసి మాట్లాడారు. కార్యక్రమంలో కొండబాబు, దేముడు, అప్పా రావు, రమేష్, అప్పలకొండ, మహాలక్ష్మి, నాయుడు పాల్గొన్నారు.

అనంతగిరి: అనంతగిరి లో సిఐటియు మండల అధ్యక్షులు పి.మంజుల ఆధ్వర్యంలో మేడే ఉత్సవాలు జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథి అనంతగిరి జెడ్పీటీసీ దీసరి గంగరాజు హాజరయ్యారు ముందుగా సిటూ సీనియర్ నాయకురాలు సిహెచ్ కళావతి జెండా ఆవిష్కరణ చేశారు. జెడ్పీటీసీ సభ్యులు దీసరి గంగరాజు మాట్లాడారు. బొర్రా గైడ్ యూనియన్ ఆధ్వర్యంలో బొర్రా కేవ్స్ లో మేడే ఉత్సవాలు సిఐటియు జెండా ఆవిష్కరించారు. కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి సోమెల నాగులు టోకురు సర్పంచ్ కిల్లో మోస్య గెమ్మెల దేవన్న ఎలక్ట్రానికల్ యూనియన్ నాయకులు అప్పలస్వామి సత్యనారాయణ హాస్టల్ వర్కర్స్ యూనియన్ గుండు ఏపిఎండీసీ నాయకులు సాగర చిన్నారావు పాంగి రవిచంద్ర అంగన్వాడీ కార్యకర్తలు కుమ్మరి చిలకమ్మ శాంతి కొండమ్మ తదితరులు పాల్గొన్నారు. బొర్రాలో కిల్లో సోమేష్ రావుపల్లి నరసింహరాజు జగన్నాథం తదితరులు పాల్గొన్నారు.



పెందుర్తి: పెందుర్తి ఏరియా, గిరిప్రసాదనగర్, బర్దన్ నగర్, పాపయ్యరాజుపాలెం, వేపగుంటలో సిపిఐ నాయకులు మేడే వేడుకలు ఘనంగా నిర్వహించారు. జోరు వర్షాన్ని కూడా లెక్క చేయకుండా ఆయా ప్రాంతాల్లో పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు ఆర్. శ్రీనివాసరావు, కామ్రేడ్ ఆర్ శ్రీనివాసరావు, ఏ రమణ, కే.నారాయణ రావు, అత్తిలి శీను, పరుశురాం, ఎం.రాము తదితరులు జెండాలు ఎగురవేశారు.

రంపచోడవరం: మేడే సందర్భంగా రంపచోడవరంలో సీఐటీయూ జిల్లా అధ్యక్ష, కార్యదర్శుల ఆధ్వర్యంలో రంపచోడవరం సిటూ జిల్లా కార్యదర్శి పల్లపు వెంకట్ జెండా ఆవిష్కరించారు. సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లపు వెంకట్‌తో పాటూ సీఐటీయూ ఏయస్ఆర్ రంపచోడవరం జిల్లా అధ్యక్షులు మట్ల వాణిశ్రీ, గిరిజన సంఘం మండల కార్యదర్శి తీగల శ్రీనివాస్, అంగన్వాడీ జిల్లా నాయకురాలు కారం రామలక్ష్మి, మంగమ్మ, సింగారమ్మ తదితరులు పాల్గొన్నారు.





మల్కాపురం: పారిశ్రామిక ప్రాంతవార్డుల్లో ముఖ్యంగా కాకరలోవ, సిండియా న్యూకాలనీ, మల్కాపురం, శ్రీహరిపురం, కోరమండల్ ఏరియాలో 137వ మేడే దినోత్సవాన్ని ఏఐటియుసి మరియు సిపిఐ ఆధ్వర్యంలో సోమవారం మేడే దినో త్సవాలు ఘనంగా జరిగాయి. కార్యక్రమంలో నాయకులు కాంద్రేగుల సత్యాంజనేయ, గుడాల రాంబాబు, నూనెల సూరిబాబు, గంది అప్పారావు ఎస్ వి త్రినాథ్, బి హరినాథ్, బి గోపి తదితరులు పాల్గొన్నారు. అలాగే ఐఎన్‌టియుసి ఆధ్వర్యంలో సోమవారం మే డే సందర్భంగా జిల్లా నాయకులు బోగా వెల్లి నాగభూషణం ఆధ్వర్యంలో పారిశ్రా మిక వాడల్లో ర్యాలీ నిర్వహించారు



విశాఖ: ఆరిలోవలోని ఆరు ప్రాంతాల్లో మేడే ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. సీపీఐ తూర్పు నియోజకవర్గం కార్యదర్శి ఎస్కే రెహమాన్ మాట్లాడుతూ నేడు కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కార్పొరేట్లకు అనుకూలంగా, కార్మికులకు వ్యతిరేకంగా వ్యవహరిస్తోందని విమర్శించారు. కార్యక్రమంలో సీపీఐ జిల్లా సమితి సభ్యురాలు ఏ.దేవుడమ్మ, ఆరిలోవ ఏరియా కార్యదర్శి కె.లక్ష్మణరావు, సిహెచ్. కాసుబాబు, కరక రమణ, కె.సందీప్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

విశాఖ : మర్రిపాలెం కూడలిలో సీపీఐ మర్రిపాలెం శాఖ , భవన నిర్మాణ కార్మికుల సంఘం (ఏఐటీయూసీ) అధ్వర్యంలో 137వ ప్రపంచ కార్మిక దినోత్సవం సందర్భంగా సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పాత్రపల్లి చంద్రశేఖర్ అరుణ పతాకాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో సిపిఐ ఉత్తర నియోజకవర్గం సహాయ కార్యదర్శి నెయ్యల నాగభూషణరావు, భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్ష, కార్యదర్శులు కోన కృష్ణారావు, కాళ్ల అదిబాబు, మాట్లాడుతూ దేశంలోని కార్మికుల బ్రతుకులు చాలా దుర్భరమైన పరిస్థితుల్లో ఉన్నాయన్నారు. భవన నిర్మాణ కార్మికులు పోరాటాలను విస్తృతంగా నిర్వహించి, హక్కులను సాధించుకునే దిశగా ముందుకు సాగాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఈటి శ్రీను, సిరపు లక్ష్మణ రెడ్డి, బి.తవిటినాయుడు,పి.శ్రీనివాసరావు, కె.వసంతరావు తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ మర్రిపాలెం శాఖ ఆధ్వర్యంలో మర్రిపాలెం రైల్వే క్వార్టర్స్ లోని రామాలయంలో నిర్వహించిన సభలో సిపిఐ కార్యవర్గ సభ్యులు పి చంద్రశేఖర్, సిపిఐ ఉత్తర నియోజకవర్గం సహాయ కార్యదర్శి నెయ్యల నాగభూషణరావు, స్థానిక కార్పొరేటర్ అలీ, ఉత్తర నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మికులు సుమారు 120 మంది పాల్గొన్నారు.



నక్కపల్లి : మేడే ఉత్సవాలు సీపీఐ ఆధ్వర్యంలో చీడిక గ్రామంలో నక్కపల్లిలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నక్కపల్లి జాతీయ రహదారి ప్రక్కన గల ఆటోస్టాండ్, నక్కపల్లి చేపలు మార్కెట్ వద్ద,ఉపమాక ఆర్చి ఆటోస్టాండ్ వద్ద,రాజయ్య పేట గ్రామంలో గల ఆటో స్టాండ్ వద్ద ఎర్రజెండాలు ఎగుర వేసి ప్రపంచ కార్మిక దినోత్సవం మేడే వర్ధిల్లాలి, కార్మికుల ఐక్యత వర్ధిల్లాలి, కార్మిక చట్టాలను కాపాడుకుందాం అని పెద్దఎత్తున నినాదాలు చేశారు ఈ కార్యక్రమంలో సిపిఐ మండల నాయకులు అజయ్ పార్థ సీఐటీయూ నాయకులు ఎం అప్పలరాజు పాల్గొన్నారు.

ఎటపాక: ఎటపాక మండలం లోని గన్నవరం, తోటపల్లి, నందిగామ, మారుమూరు, నెల్లిపాక, లక్ష్మిపురం, కృష్ణవరం, కొత్తూరు, కన్నాపురం, రంగాపురం, పట్టుచీరలో సీపీఐ ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ముందుగా గన్నవరం లోని సీపీఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు అమరజీవి కామ్రేడ్ కందుకూరి మంగరాజు స్మారక స్థూపం వద్ద నివాళులు అర్పించి సీపీఐ సీనియర్ నాయకులు వాళ్లభనేని సత్యనారాయణ సిపిఐ జెండా ఆవిష్కరించారు. కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యురాలు, జిల్లా సహాయ కార్యదర్శి కందుకూరి స్వర్ణ, సర్పంచ్ గద్దం భద్రమ్మ, సిపిఐ మండల కార్యదర్శి ఎలిసాల నాగరాజు, డివిజన్ సహాయ కార్యదర్శి వాసం రాము, డిహెచ్పిఎస్ అధ్యక్షులు వరద బ్రహ్మం, ముసునూరి వెంకన్న బాబు, పూస రాఘవలు, సవలం వెంకటేష్,గద్దం వెంకటేశ్వర్లు, మైపా సాయి, పొందు రమణయ్య, ఏడిద సుబ్బారావు, సాయిలు పాల్గొన్నారు.

ముంచింగిపుట్టు: మండల కేంద్రంలో సిఐటియు మండల కార్యదర్శి కె.శంకర్‌రావు జెండా ఆవిష్కరించారు కార్యక్రమంలో అంగన్వాడీ ఆశ కార్యకర్తలు ముఠా కార్మికులు సానిటేషన్ కార్మికులు భాష వాలంటరీలు భవాని ఎం ఎం శ్రీను జి నారాయణ, కె. కొండయ్య, కె గణేషరావు, తదితరులు పాల్గొన్నారు.

యస్. రాయవరం : మండలంలో అడ్డురోడ్డు, ధర్మవరం, యస్. రాయవరం తదితర గ్రామాల్లో మేడే ఉత్సవాలు ఘనంగా జరిగాయి. అడ్డురోడ్డు ఎఐటియుసి ఆధ్వర్యంలో ఆటో స్టాండ్ వద్ద జెండా ఆవిష్కరించారు.



యలమంచిలి : యలమంచిలి మున్సిపాలిటిలో ఏఐటీయూసీ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మున్సిపల్ వర్కర్స్ యూనియన్ కార్యదర్శి గనిశెట్టి ఏసుదాస్ మాట్లాడుతూ 137వ ప్రపంచ కార్మిక దినోత్సవం సందర్భంగా పతాకాన్ని ఆవిష్కరించుకున్నామని, కార్మికులు పోరాడి సాధించిన కార్మిక హక్కులను కాపాడుకోవడానికి తిరిగి పోరాటాలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు వై.నూకరాజు,సి.హెచ్.వెంకటరమణ, జి.రమణ, డి.మహేష్, వై.నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## అరకు మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడుగా గంగాధర్

విశాలాంధ్ర-అరకులోయ: అరకులోయ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడిగా మండలంలోని లోతేరు పంచాయతీ లోతేరు గ్రామానికి పాంగి. గంగాధర్ ను నియమించి ఉత్తర్వులు జారీచేసినట్లు అరకు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ఇన్చార్జి జంపరంగి వెంకటబాబు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఆదివాసి చైర్ పర్సన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, అరకులోయ నియోజకవర్గ ఇన్చార్జి పాచిపెంట శాంతకుమారి ఆదేశాల మేరకు మండలంలోతేరు గ్రామానికి చెందిన పాంగి గంగాధర్ ను అరకులోయ మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడిగా నియామక ఉత్తర్వులు జారీ చేసామన్నారు.

## ఎడుస్కిల్స్‌తో గీతం అవగాహన ఒప్పందం

విశాలాంధ్ర-మధురవాడ: ఇండస్ట్రీ-4.0 అవసరాలకు తగిన విధంగా ఇంజనీరింగ్ యవతలో డిజిటల్ నైపుణ్యాలను పెంచడానికి ప్రముఖ శిక్షణ సంస్థ ఎడుస్కిల్స్ ఫౌండేషన్‌తో గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం సోమవారం అవగాహన ఒప్పందాన్ని కుదుర్చుకుంది. గీతం ఎకడమిక్ ప్రో వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ జయశంకర్ ఇ వారియర్ సమక్షంలో రిజిస్ట్రార్ ప్రొఫెసర్ డి.గుణశేఖరన్ మరియు ఎడుస్కిల్స్ ఫౌండేషన్ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ డాక్టర్ సత్యరంజన్ బిస్వాల్ అవగాహన ఒప్పందంపై సంతకాలు చేశారు. ఈ సందర్భంగా గీతం ఎకడమిక్ ప్రో వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ జయశంకర్ ఇ వారియర్ మాట్లాడుతూ పరిశ్రమల అవసరాలను గుర్తించి అందుకు తగిన విధంగా నైపుణ్యాలను పెంచే ఉద్దేశ్యంలో గీతం ప్రణాళికాయుతంగా వ్యవహరిస్తోందని వెల్లడించారు. ఎడుస్కిల్స్ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ డాక్టర్ సత్యరంజన్ బిస్వాల్ మాట్లాడుతూ పరిశ్రమలలో క్లౌడ్ కంప్యూటింగ్, సైబర్ సెక్యూరిటీ, రోబోటిక్ ప్రోసెస్స్ ఆటోమేషన్, కృత్రిమ మేధ, మిషన్‌లెర్నింగ్‌లపై గీతం విద్యార్థులకు ఇంటర్న్‌షిప్ అవకాశాలు లభిస్తాయన్నారు. గీతం కెరీర్ గైడెన్స్ సెంటర్ డైరెక్టర్ ఎస్.వంశీకిరణ్ మాట్లాడుతూ అవగాహన ఒప్పందం ద్వారా గీతం అధ్యా పకులకు శిక్షణ, పరిశ్రమలతో కలిసి కార్యక్రమాల నిర్వహణ, విద్యార్థులకు మెరుగైన ఉద్యోగావకాశాలు లభించగలవన్నారు.

## టిటిడి ఛైర్మన్ జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-భీమిలి: భీమిలి పార్టీ కార్యాలయంలో టిటిడి ఛైర్మన్ మూడు జిల్లాల కోఆర్డినేటర్ వైవి సుబ్బారెడ్డి జన్మదిన వేడుకలు మాజీ మంత్రి భీమిలి ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది. ఎమ్మెల్యే కేకు కట్ చేసి సుబ్బారెడ్డి రాజకీయ ప్రయాణ సాఫీగా సాగాలని శుభాకాంక్షలు తెలుపుతూ అభిమానులు మధ్య సందడి చేసారు. అనంతరం పేద మహిళలకు ముత్తంశెట్టి చీరలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో భీమిలి నియోజకవర్గం వైసిపి శ్రేణులు పాల్గొన్నారు.

## పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా పెరగని ఆదాయం

### సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి జెవి సత్యనారాయణ మూర్తి

విశాలాంధ్ర-విశాఖ: దేశంలో పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా వారి ఆదాయాలను పెంచడంలో పాలకుల వైఫల్యం స్పష్టంగా కనిపిస్తోందని సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి జెవి సత్యనారాయణ మూర్తి అన్నారు. మేడే సందర్భంగా సీపీఐ విశాఖ జిల్లా కార్యాలయంలో మేడే పతాకాన్ని ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోవిడ్ అనంతరం దేశంలో వచ్చిన మార్పులను గమనిస్తే శ్రామిక వర్గాల ఆదాయం గణనీయంగా తగ్గిందని, కుబేరుల ఆదాయం పెరిగిందని అన్నారు. ఉత్పత్తి రంగం కుదేలయ్యి, లక్షలాది మంది కార్మిక వర్గం రోడ్డున పడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. పేద, ధనిక వర్గాల మధ్య అంతరం పెరిగిందని ఆవేదన వ్యక్తంచేశారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా ఆదాయాలను పెంచడంలో విఫలమైందని అన్నారు. కార్యక్రమం లో సీపీఐ జిల్లా కార్యదర్శి ఎం పైడిరాజు, కార్యవర్గ సభ్యులు క్షేత్రపాల్, నాయకులు జి కాసుల రెడ్డి, రాజు, ఫణింద్ర, శ్రీనివాస్, అప్పన్న, నాగరాజు, నూకరాజు, మూర్తి తదితరులు పాల్గొన్నారు.

## మేడేతో శ్రామికుల జీవితాల్లో వెలుగులు

విశాఖ: శ్రామికుల జీవితాల్లో మే డే పెనుమార్పులకు శ్రీకారం చుట్టిందని కేజీహెచ్ సూపరింటెండెంట్ అశోక్ కుమార్ అన్నారు. ఏపీ మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి జేడీ నాయుడు ఆధ్వర్యంలో కింగ్ జార్జ్ హాస్పటల్ లో మేడే ఉత్సవాలు సోమవారం ఘనంగా నిర్వహించారు. మేడే పతాకాన్ని ఆవిష్కరించిన అనంతరం సి.ఎస్.ఆర్. బిల్డింగ్ లో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ తమ హక్కులను కాపాడుకోవడం కోసం కార్మికులంతా ఏకంకావాలన్నారు. కార్మికుల సంక్షేమం, అభివృద్ధికి నిరంతరం పోరాటాలు చేస్తున్న యూనియన్ నాయకుల అంకిత భావాన్ని కొనియాడారు. యూనియన్ గౌరవ అధ్యక్షులు జెవి సత్యనారాయణమూర్తి మాట్లాడుతూ మేడే అంటే కార్మికుల్లో సమస్యలపై ప్రశ్నించే తత్వం, పోరాట పటిమను రగిలించిన రోజని అన్నారు. నేడు కార్పొరేట్ ప్రభుత్వాల వల్ల ఎనిమిది గంటల పనిదినం కోసం పోరాటాలు చేయాల్సిన పరిస్థితులు వచ్చాయన్నారు. కార్మికుల హక్కులు కాపాడటంలో ఏఐటీయూసీ అనుబంధ సంస్థలు కట్టుబడి ఉన్నాయని స్పష్టం చేశారు. కార్యక్రమంలో కేజీహెచ్ సహాయ సంచాలకులు చిట్టూరి శ్రీనివాస్ కుమార్, కృష్ణా కన్ స్ట్రక్షన్ ఇన్చార్జి మద్దాల రామ సుబ్బారావు, యూనియన్ ప్రధాన కార్యదర్శి జెడి నాయుడు, ఏఆర్ఎంఓ పి.అరుణాదేవి, శంకర్ రావు, యూనియన్ గౌరవ సలహాదారులు పైడిరాజు, కేజీహెచ్ కమిటీ సభ్యులు రాజేశ్వరి, అప్పలరాజు, మంగమ్మ, రాము, వినోద్ కుమార్, గణేష్, కుమారి, నూకరాజు, సాయి, 300 మంది కేజీహెచ్ కాంట్రాక్ట్, శానిటేషన్, సెక్యూరిటీ కార్మికులు పాల్గొన్నారు.

## వాడవాడలా మేడే ఉత్సవాలు

విశాలాంధ్ర-తగరపువలస: భీమిలి, తగరపువలస, పద్మనాభం, ఆనందపురం, సొంట్యాం, నేల కుండీలు తదితర ప్రాంతాల్లో మేడే ఉత్సవాలు జరిగాయి. ఆటో ముఠా అంగన్వాడి ఎండిఎం తోపుడు బండ్లు భవన నిర్మాణ కార్మికులు మేడే ఉత్సవాల్లో పాల్గొన్నారు. కార్యక్రమంలో సిటూ భీమిలి జోన్ అధ్యక్షులు ఆర్ఎస్ఎన్‌మూర్తి, కార్యదర్శి రవ్వ నర్సింగరావు, జోన్ కమిటీ నాయకులు ఎస్ అప్పలనాయుడు, కే నాగరాణి నాగరాజు, ఆటో యూనియన్ నాయకులు నేలత్ రాము, పెంటరాజు, నమ్మనాయుడు, పంపాను సూర్యనారాయణ, దామోదరం బాబాజీ, భాగంలక్ష్మి, వెంకట్, ఇంటి రాంబాబు పాల్గొన్నారు.

కూనవరం: సిపిఐ కార్యాలయం వద్ద పాత బస్టాండ్ సెంటర్ టేకుల బోరు సెంటర్ మండలంలోని కొండరాజుపేట గ్రామంలో సిపిఐ ఆధ్వర్యంలో మేడే ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా మండల కార్యదర్శి గుజ్జా మోహన్ రావు మాట్లాడారు సిపిఎం ఆధ్వర్యంలో కూనవరం టేకుల బోరు రేగులపాడు చినార్కూరు అభిచర్ల కూటూరు లింగాపురం పల్లూరులలో ఎర్రజెండా ఎగరవేసి నినాదాలు చేశారు. కార్యక్రమంలో సిపిఐ డివిజన్ కార్యదర్శి మండ దుర్గాప్రసాద్ రైతుసంఘం నాయకులు లంబ శ్రీనివాసరావు బుడిపిటి వెంకటేశ్వర్లు సూర వెంకటేశ్వర్లు జతక సూర్య చంద్రరావు సిపిఎం నాయకులు కొమరం పెంటయ్య మేకల నాగేశ్వరరావు తాళ్లూరు శ్రీను పాల్గొన్నారు.



మారేడుమిల్లి : మేడేను పురస్కరించుకొని మండల కేంద్రం మారేడుమిల్లిలో జిసిసి డిపో జట్టు కార్మికులు కార్మిక దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కార్మికులంతా ఐక్యత కలిగి ఉండాలన్నారు. జెండాను ఎగరవేసి కార్మికులు ఐక్యత వర్ధిల్లాలి అంటూ నినాదాలు చేశారు. సమస్యలపై ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో, జిసిసి జట్టు కార్మికులు అప్పారావు, ఆదిరెడ్డి, అప్పారావు భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

ఆనందపురం : ఆనందపురం జంక్షన్ పలు చోట్లలో మున్సిపల్ వర్కర్స్ మేడే సందర్భంగా సిఐటియు, ఐద్వా నాయకుల ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ చేశారు ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ , కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ వ్యతిరేక విధానాలు నశించాలని హక్కులు చట్టాలు గురించి నాయకులు మేడే విశిష్టత గురించి తెలిపారు.కార్మికుల గళం శ్రమ గుర్తింపు నిదర్శనంగా మేడేను జరుపుకుంటామని తెలిపారు ఈ కార్యక్రమంలో సిఐటియు ఐద్వా నాయకులు, మున్సిపల్ వర్కర్స్ , ముఠా కార్మికులు, అంగన్వాడి కార్మికులు పాల్గొన్నారు.

## కరాటే పోటీలలో ఎన్టీపీసీ విద్యార్థుల ప్రతిభ

విశాలాంధ్ర-పరవాడ;అచ్యుతాపురంలో ఏప్రిల్ 30న నిర్వహించిన రెండవ రాష్ట్రస్థాయి ఓపెన్ కరాటే చాంపియన్ షిప్‌లో ఎన్టీపీసీ దీపాంజలినగర్‌కు చెందిన విద్యార్థులు సత్తా చాటారు. 11 మంది వివిధ విభాగాల్లో పాల్గొని పలు పతకాలు సాధించారు. ఇందులో వి.వర్షిత్ రెండు గోల్డ్ మెడల్స్ ఒక సిల్వర్ మోడల్ సాధించగా,ఎన్.ఖ్యాతినాథ్ రెండు గోల్డ్ మెడల్స్ ఒక బ్రాంజ్ మెడల్ సాధించారు. అలాగే కెకెఎస్ సాత్విక్, అశ్విన్ అనీష్ ఒక్కొక్క గోల్డ్ మెడల్, సిల్వర్ మెడల్, బ్రాంజ్ మెడల్, పి.అజయ్ కుమార్ ఒక గోల్డ్ మెడల్ రెండు సిల్వర్ మెడల్స్ సాధించారు. సమీక్ష సాహూ, కెకె వైష్టవి, టి.సుమశ్రీ, టి.భవ్యశ్రీ రెండేసి సిల్వర్ మెడల్స్ సాదించగా, ఆదిదేవ్ అనీష్ ఒక సిల్వర్ మెడల్, బి.తేజస్విని ఒక బ్రాంజ్ మెడల్ సాధించారు. వీరంతా ఆగస్టులో జరుగనున్న జాతీయ పోటీల్లో పాల్గొంటారని కోచ్ గొర్లి పుష్పారావు తెలిపారు. సోమవారం దీపాంజలినగర్‌లో జరిగిన కార్యక్రమంలో విద్యార్థులను కోచ్ అభినందించారు.

## ఘనంగా ఏకాదశి పూజలు

విశాలాంధ్ర-సింహాచలం: ఉత్తరాంధ్ర ఆరాధ్య దైవం శ్రీవరాహలక్ష్మీ నృసింహ స్వామివారి ఆలయంలో వైశాఖశుద్ధ ఏకాదశి పూజలు సోమవారం వైభవంగా జరిగింది. తెల్లవారుజామున సుప్రభాతం, ఆరాధన సేవల అనంతరం బాలభోగం స్వామికి నివేదించారు. ఉత్సవమూర్తులు గోవిందరాజస్వామి వారిని దేవేరులతో కలిసి కళ్యాణ మండపంలో ఏకాదశి విశేషంగా స్వామివారికి స్వర్ణతులసీ దళార్చన అర్జితసేవ సంప్రదాయంగా నిర్వహించారు. అనంతరం ఆర్జిత గరుడ సేవ, నిత్యకళ్యాణం శాస్త్రోక్తంగా జరిగింది. స్థానాచార్యులు డాక్టర్ టీపి. రాజగోపాల్, ప్రధానార్చకులు. గొడవర్తి శ్రీనివాసాచార్యులు పర్యవేక్షణలో అర్చక బృందం ఆర్జితసేవలను పాంచరాత్ర ఆగమ శాస్త్ర ప్రకారం నిర్వహించారు. దీంతో ఈ ప్రాంతమంతా భక్తులతో కిటకిటలాడింది.

## వరదమయమవుతున్న ఆస్పత్రి ఆవరణ

విశాలాంధ్ర-అడ్డతీగల: అల్లూరి సీతారామరాజు జిల్లా చింతూరు పాత హాస్పటల్ గ్రౌండ్ లోవాటర్ ట్యాంక్ నుండి నీరు వృధాగా వృధాగా పోతుంది. ఇలా పోతుండటంతో గ్రాండ్ మొత్తం నీటితో నిండి పోయే అవకాశం ఉంది. ఇప్పటికైనా సంభందిత అధికారులు స్పందించి నీరు వృధాగా పోకుండా చూడాలని పరిసర ప్రాంత ప్రజలు కోరుతున్నారు.

## చింతూరు ఏఎస్పీ గా రాహుల్ మీన

విశాలాంధ్ర- రంపచోడవరం: చింతూరు ఎయస్ పి గా రాహుల్ మీన సోమవారం పదవి బాధ్యతలు స్వీకరించారు.

## స్పందన అర్జీలపై సకాలంలో జవాబులు ఇవ్వాలి

### కలెక్టర్ రవి పట్టన్ శెట్టి

**విశాలాంధ్ర బ్యూరో-అనకాపల్లి:** స్పందన కార్యక్రమంలో వచ్చిన దరఖాస్తులు ఫిర్యాదులపై సకాలంలో స్పందించి అర్జీ దారులకు జవాబులు ఇవ్వాలని కలెక్టర్ రవి పట్టన్ శెట్టి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన స్పందన కార్యక్రమంలో ఆయన ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. జేసీ ఎం. జాహ్నవి, జిల్లా రెవిన్యూ అధికారి పి. వెంకటరమణ కూడా దరఖాస్తులు స్వీకరించారు. కలెక్టర్ మాట్లాడు తూ. స్పందన దరఖాస్తులపై జిల్లాలోశాఖల పనితీరు మరింత మెరుగు పరుచుకోవాలన్నారు. వ్యవసాయ శాఖ, డిఆర్‌డిఏ శాఖలు స్పం దన అర్జీలు పరి ష్కారంలో సం తృప్తికర శాతం ఎక్కువగా ఉన్నందుకు వారిని అభినందించారు. అదే స్ఫూర్తితో మిగిలిన శాఖలు కూడా సంతృప్తికర సమాధానాలు, పరిష్కారాలు అందజే యాలని చెప్పారు. స్పందన లో జిల్లాలోని అన్నిశాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## ఉద్యోగుల హక్కులు హరిస్తే ప్రభుత్వానికి తగిన గుణపాఠం తప్పదు

### సిపిఎస్ రద్దుకై ఉద్యోగ సంఘాలు వర్షంలో ఆందోళన

**విశాలాంధ్ర బ్యూరో-విశాఖపట్నం :** మేడే సందర్భంగా ఉద్యోగుల హక్కుల పరిరక్షణ కోసం సోమవారం ఉదయం బోరు వర్షంలో ఆంధ్ర ప్రదేశ్ కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ ఎంప్లాయీస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు రొంగలి అప్పలరాజు, రాష్ట్ర ప్రదాన కార్యదర్శి కె. పార్థసారథి, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం. ఉమామహేశ్వరరావు ,కే. సతీష్ లు విశాఖ అధ్యక్షులు జి .సూర్యప్రకాష్ , కార్యదర్శి గున్నూరు శ్రీను, విశాఖ ఆర్థిక కార్యదర్శి , కే .రమాదేవి మహిళా అధ్యక్షురాలు,బి.దేముడు బాబు విశాఖ అర్బన్ అధ్యక్షుడు,సిహెచ్.రాము, రాష్ట్ర కార్యదర్శి ,బి .శ్రీనివాస్ అర్బన్ ఉపాధ్యక్షుడు , ఈ. భరత్ కుమార్ విశాఖ ఉపాధ్యక్షుడు తోపాటు సుమారు 350 మంది ఆధ్వర్యములో సిపిఎస్ రద్దు- పాత పెన్షన్ పునరుద్ధరణ నినాదంతో ఉద్యోగుల ఉప్పెన కార్యక్రమాము సందర్భముగా ఆర్టీసీ కాంప్లెక్స్ గుడివాడ గురునాథ రావు విగ్రహం నుండి సెంట్రల్ పార్క్ చుట్టు సర్వీసు రోడ్డు లో ఫుట్ ర్యాలీ నిర్వహించి అనంతరం ఉమెన్స్ కాలేజీ ఎదురుగ సెంట్రల్ పార్క్ ఫుడ్ కోర్టు వద్ద సభ నిర్వహించారు . ఈ సభకి ముక్య అతిధులుగా ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పాకలపాటి రఘురామ రాజు , ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవి లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయ కులు మాట్లడుతూ విశాఖ పట్నంలో సిపిఎస్ ఉద్యోగులు పాత పెన్షన్ సాధనకై ఉద్యోగుల ఉప్పెన అనే కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు. ప్రస్తుతం అధికారంలో ఉన్న ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వారం రోజుల్లో రద్దు చేస్తామని హామీని ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టారని, ఎన్నికల మేనిఫెస్టోలో ఉన్న అన్ని పధకాలు నెరవేరుస్తున్నాము అని చెప్పుకుంటున్నారని మండిపడ్డారు. ప్రభుత్వం ఉద్యోగుల పట్ల చాలా నిర్లక్ష్య వైఖరి అవలంబిస్తుందని, వెంటనే తమ సమస్యలు పరిష్కరించకపోతే ప్రభుత్వం కు తగిన గుణపాఠం చెప్పడం ఖాయమని హెచ్చరించారు.

## చంద్రబాబు ప్రతీరోజూ జనసేన జపం : వైసీపీ విమర్శ

విశాలాంధ్ర-పాయకరావుపేట: రాబోయే ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని టీడీపీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు ప్రతీ రోజూ జనసేన జపం చేస్తున్నాడని జడ్పీటీసీ లంకా సూర్యనారాయణ, వైసీపీ అనకాపల్లి జిల్లా ప్రచార కమిటి అధ్యక్షులు దగ్గుపల్లి సాయిబాబా, మార్కెట్‌యార్డు వైస్ చైర్మన్ గూటూరు శ్రీనివాసరావు విమర్శించారు. సోమవారం స్థానిక విలేఖర్లతో మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీకి చెందిన వారినే తిరిగి ఆపార్టీలో చేరినట్లుగా కండువాలు వేశారని ఆరోపించారు. వైసీపీ నుంచి ఒక్క కార్యకర్త కూడా టీడీపీలో చేరలేదన్నారు. వైసీపీ హయాంలో జరిగిన అభివృద్ధి టీడీపీ నేతలకు కనపించవా అని ప్రశ్నించారు. ఎన్నో ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న రోడ్లు వైసీపీ ప్రభుత్వ హయాంలో పూర్తి చేశామన్నారు. గ్రామ సచివాలయాలు, వెల్‌నెస్ సెంటర్లు, రైతు భరోసా కేంద్రాలు వైసీపీ ప్రభుత్వ హయాంలో నిర్మించినవేనన్నారు. ఎన్నో ఏళ్లుగా నోచుకోని రోడ్లు వైసీపీ ప్రభుత్వ హాయంలో వేశామని తెలిపారు. వైసీపీ ప్రభుత్వ హాయంలో ప్రభుత్వ పథకాలు నేరుగా లబ్ధిదారులకు అందుతున్నాయని, టీడీపీ హయంలో జన్మభూమి కమిటీల్లా కమీషన్లు తీసుకోలేదన్నారు. జగన్మోహన్‌రెడ్డి చిన్నాన్నను చంపించారని చెబుతున్న మాజీ ఎమ్మెల్యే అనిత, మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ మరణానికి కారణం ఎవరని ప్రశ్నించారు. జడ్పి అతిథిగృహంకు టీడీపీ హయాంలో రూ.60లక్షలు ఖర్చు చేస్తే, వైసీపీ హయాంలో రూ.70లక్షలు ఖర్చు చేశామన్నారు. మెయిన్‌రోడ్డును అడ్డుకున్న వారు అప్పట్లో టీడీపీలోనే ఉన్నారని వారితో ఎందుకు అనిత చర్చలు జరపలేదని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ మండల అధ్యక్షుడు ధనిశెట్టి బాబూరావు, తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్ పాస్ కాని విద్యార్థులకు ప్రత్యేక తరగతులు

**విశాలాంధ్ర-హుకుంపేట:** ఇటివల జరిగిన ఇంటర్ మీడియాట్ పబ్లిక్ పరిక్షల్లో పెయిల్ అయిన ప్రదమ, ద్వితీయ సంవత్సరల విధ్యార్థులు సప్లిమేంటరీ పరీక్షలకు ముందు బోర్డ్ ఆఫ్ ఇంటర్ మీడియట్ ఎడ్యుకేషన్ కమిషనర్ వారి ఆదేశాల మేరకు ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నట్లు స్థానిక ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాల్ కే.సింహాచలం నాయుడు అన్నారు. సోమవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ఈ నెల 1 నుంచి 20వ తేది వరకు ప్రతీరోజు ఉదయం 08:30 ని॥లకు స్థానిక ప్రభుత్వ కళాశాలలో తరగతులు జరుగుతాయని అన్నారు..

## జేఈఈ అడ్వాన్స్‌డ్ కు అర్హత సాధించిన 14000 మంది అన్ అకాడమీ విద్యార్థులు

**విశాలాంధ్ర-విశాఖ సిటీ:** జేఈఈ అర్హత పరీక్షల్లో అన్ ఆకాడమీలో ఆన్ లైన్ ద్వారా శిక్షణ పాఠాలు నేర్చుకున్న దాదాపు 14000 మంది విద్యార్థులు జేఈఈ మెయిన్, 2023 పరీక్షల్లో టాప్ ర్యాంకులు సాధించారు. తద్వారా అడ్వాన్స్ డ్ పరీక్షకు అర్హత సాధించారనీ ఆ సంస్థ ప్రతినిధి వెల్లడించారు. అన్ అకాడమీ ద్వారా పాఠాలు నేర్చుకుని ఇషాన్ ఖండేవాల్ (ఆల్ ఇండియా ర్యాంకు 11), దేషాంక్ ప్రతాప్ సింగ్ (ఆలిండియా ర్యాంకు 12), నిపున్ గోయల్ (ఆలిండియా ర్యాంకు 13) ఉన్నారన్నారు. దాదాపు 150కి పైగా విద్యార్థులు 99 శాతానికి పైగా మార్కులు సాధించారనీ, 120 మందికి పైగా విద్యార్థులు 99.9 శాతానికి పైగా మార్కులు సాధించారన్నారు. టాప్ 10లో 5గురు విద్యార్థులు, 99 శాతానికి పైగా మార్కులు సాధించిన విద్యార్థులు 1450 మందికి పైనే టాప్ 1000 లోపు ర్యాంకులు సాధించిన విద్యార్థులు 91 మంది ఉన్నారన్నారు.

## ఆదిరెడ్డి శ్రీనివాస్ అరెస్ట్ అక్రమం : పైలా

**విశాలాంధ్ర-కె.కోటపాడు:** దివంగత తెలుగుదేశం నేత కింజరాపు ఎర్రం నాయుడు కుమార్తె, ఎమ్మెల్యే ఆదిరెడ్డి భవాని భర్త టిడిపి నేత ఆదిరెడ్డి వాసు అరెస్టు అక్రమమని మాడుగుల టిడిపి సీనియర్ నాయకులు పైలా ప్రసాదరావు అన్నారు. చిట్ ఫండ్ వ్యవహారాల్లో జగన్‌రెడ్డి రాజకీయ ప్రయోజనాల కోసమే బీసీ నేతలైన మాజీ ఎమ్మెల్సీ ఆదిరెడ్డి అప్పారావును, రాజమ హేంద్రవరం ఎమ్మెల్యే ఆదిరెడ్డి భవాని భర్త ఆదిరెడ్డి వాసును సిఐడి పోలీసులు అరెస్టు చేయడం సిగ్గుచేటు అన్నారు. నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యలపై ప్రజాక్షేత్రంలో గళం విప్పుతూ ప్రభుత్వాన్ని నిలదీస్తున్న ఆదిరెడ్డి కుటుంబంపై కక్ష కట్టడం దారుణమని అన్నారు. ఓవైపు వివేకానంద రెడ్డి కేసులో సిబిఐ దూకుడు పెంచుతున్న క్రమంలో కేవలం ప్రజల దృష్టి మరల్చడానికే బీసీ నేతలను టార్గెట్ చేశారని అన్నారు. ఉత్తరాంధ్రలో మంచి రాజకీయ పలుకుబడి వున్న వర్గానికి చెందిన ఆడబిడ్డ భవానిని మానసిక క్షోభకు గురిచేయడాన్ని జీర్ణించుకోలేని పరిస్థితి వుందని అన్నారు.. ఈ తరహా చర్యలకు జగన్ ప్రభుత్వం తగిన మూల్యం చెల్లించే సమయం దగ్గరపడింది అని పైలా అన్నారు.

## అభివృద్ధి పనుల్లో అక్రమాలపై పునఃపరిశీలన చేయండి

### కమిషనర్ కు జనసేన కార్పొరేటర్ మూర్తియాదవ్ వినతి



విశాలాంధ్ర బ్యూరో-విశాఖపట్నం: మార్చి రెండవ వారం వరకు మహా విశాఖ నగరపాలక సంస్థ కమిషనర్ గా పనిచేసి కృష్ణా జిల్లా కలెక్టర్ గా బదిలీపై వెళ్లిన రాజాబాబు హయాంలో జీవీఎంసీకి వందల కోట్ల రూపాయలు గండి పడిందని, పెద్దఎత్తున అవినీతి అక్రమాలు జరిగాయన్న ఆరో పణలు వచ్చాయని అభివృద్ధి పనుల్లో జరిగిన అక్రమాలపై పున:పరిశీలన చేయాలని నూతనంగా కమిషనర్‌గా బాధ్యతలు చేపట్టిన సాయికాంత్ వర్మను జనసేన 22 అవార్డు కార్పొరేటర్ పీతల మూర్తి యాదవ్ కోరారు సోమవారం జీవీఎంసీ కమిషనర్‌కు వినతిపత్రం అందజేశారు. ఇటివల జరిగిన ఇన్వెస్ట్మెంట్ సదస్సు, జి 20 సదస్సుల పనుల్లో భారీ కుంభకోణాలు జరిగాయని, గత కమిషనర్ పాలన సర్వస్వం అవినీతి అక్రమాలకు చిరునామాగా మారిందన్న ఫిర్యాదులు వచ్చాయన్నారు. వీటన్నింటిపై సమగ్ర విచారణ జరిపి ఆయన నిర్ణయాలను పునః సమీక్షించి మహావిశాఖ నగరపాలక సంస్థను అవినీతి అక్రమాల నుంచి బయటకు తీసుకు రావలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నాం అన్నారు..

## ట్రైకర్ డైరెక్టర్లుగా బాధ్యతలు స్వీకరించిన సరస్వతి, లోవరాజు

**విశాలాంధ్ర-కొయ్యూరు :** ఏపీ ట్రైకర్ డైరెక్టర్లుగా నూతనంగా నియమితులైన సుమర్ల సరస్వతి, సుర్ల లోవరాజు లు బాధ్యతలను స్వీకరించారు. ట్రైకార్ డైరెక్టర్లుగా నూతనంగా నియమితులైన కొయ్యూరు మండలానికి చెందిన వైసీపీ సీనియర్ నేత సుమర్ల సరస్వతి, చింతపల్లి మండలానికి చెందిన వైసీపీ సీనియర్ నేత సుర్ల లోవరాజు సోమవారం బాధ్యతలు స్వీకరించారు. విజయవాడలో ట్రైకర్ కార్యాలయంలో ట్రైకర్ చైర్మన్ శతక బుల్లిబాబు వీరిరువురికి నియామక పత్రాలు అందజేయడంతో డైరెక్టర్లుగా బాధ్యతలు స్వీకరించారు. నూతన డైరెక్టర్లుగా బాధ్యతలు చేపట్టిన సరస్వతి లోవరాజు లను ట్రైకర్ చైర్మన్ బుల్లిబాబు ఇతర నేతలు అధికారులు పుష్పగుచ్చాలు అందజేసి అభినందించారు.

## సిబిసిటి పరిజ్ఞానంపై గీతం దంత కళాశాల వర్క్‌షాప్

**విశాలాంధ్ర-మధురవాడ:** తల మరియు మెడ ప్రాంతంలో తలెత్తే సమస్యలు, దంత వైద్య విధానంలో అవసరమైన డయాగ్నస్టిక్ పరిశీలనపై గీతం దంత వైద్య కళాశాల మరియు ఆసుపత్రి ఆధ్వర్యంలో కోన్ బీమ్ కంప్యూటెడ్ టోమోగ్రఫి (సిబిసిటి) పై జాతీయ స్థాయి వర్క్‌షాప్‌ను సోమవారం నిర్వహించారు. దంత కళాశాల ఓరల్ మెడిసిన్ మరియు రేడియాలజీ విభాగం నిర్వహించిన ఈ వర్క్‌షాప్‌నకు దేశంలోనే వివిధ ప్రాంతాల నుంచి వంద మందికి పైగా వైద్యులు హాజరయ్యారు. ఈ వర్క్‌షాప్‌ను జిమ్‌సర్ ఇఎన్‌టి విభాగం అధిపతి డాక్టర్ జి.యుగంధర్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఆగ్రాకు చెందిన 3డి ఇమేజింగ్ సెంటర్ నిపుణులు డాక్టర్ వైభవ్ గార్గ్, డాక్టర్ మయూరి గార్గ్ రిసోర్స్‌పర్సన్‌లుగా వ్యవహరించారు. సిబిసిటి సాఫ్ట్ వేర్‌ల ఆధారంగా వైద్య పరీక్షలు, నిర్ధారణ ఏవిధంగా చేయవచ్చో వివరించారు. కార్యక్రమంలో గీతం వైద్యులు డాక్టర్ పి.సురేష్‌కుమార్, డాక్టర్ వై.పవన్‌కుమార్ పాల్గొని సిబిసిటి ప్రాధాన్యతను వివరించారు. వర్క్‌షాప్‌లో పాల్గొన్న వైద్యలకు సర్టిఫికేట్‌లు అందజేశారు.

## నవరత్నాల అమలుతో పేదల జీవితాల్లో వెలుగు

### ఎమ్మెల్యే అన్నంరెడ్డి అదీప్‌రాజ్

**విశాలాంధ్ర-పరవాడ;** నవరత్నాల అమలుతో పేదల జీవితాల్లో వెలుగులు కనిపిస్తున్నాయని పెందుర్తి ఎమ్మెల్యే అన్నంరెడ్డి అదీప్‌రాజ్ అన్నారు. పరవాడ మండలం కన్నూరు పంచాయితీలో సోమవారం నిర్వహించిన గడవ గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. కన్నూరు, మామిడివానిపాలెం గ్రామాల్లో గడప గడపకు వెళ్లి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సంధర్భంగా ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల గురించి వివరించారు, నవరత్నాల్లాంటి పథకాలు అమలు చేసి పేదల జీవితాల్లో వెలుగు నింపిన ఘనత సీఎం జగన్మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. అర్హులైన వారు ఎవరి ఒత్తిడి లేకుండా నేరుగా పథకంతో లబ్ధిపొందవచ్చన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలతో లబ్ధిదారుని ఖాతాలోనే నేరుగా నగదు జమ అవుతోందన్నారు. అమ్మఒడి, రైతు భరోసా, వైఎస్ఆర్ పింఛన్, జగనన్న విద్యాదీవెన, వైఎస్ఆర్ ఆసరా వంటి పథకాలు చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతాయన్నారు. పేదల సొంత ఇంటి కలలను కూడా నిజం చేస్తున్నామని పేర్కొన్నారు. అంతకు ముందు జల్‌జీవన్ మిషన్‌లో భాగంగా రూ.55 లక్షలతో తలపెట్టిన ఇంటింటి కుళాయి పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేసారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గొల్లవిల్లి కృష్ణవేణి, వైసీపీ నాయకులు పైల శ్రీనివాసరావు, పైల అప్పలనాయుడు, గంతకోరు రవి, ఎంపీడీఓ హేమసుందరరావు, ఆర్‌డబ్ల్యూఎస్ డిఈ విజయలక్ష్మి, ఈవోఆర్‌డీ పద్మజ, ఏపీఎం కనకమ్మ తదితరులు పాల్గొన్నారు.

## పాడేరు జిల్లా కేంద్రం ఏఎస్‌పి గా దీరాజ్ ఐపిఎస్

**విశాలాంధ్ర-పాడేరు :** స్థానిక జిల్లా కేంద్రం పాడేరు డివిజన్ ఏఎస్పీగా దిరాజ్ ఐపీఎస్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. స్థానిక ఏ ఎస్ పి కార్యాలయంలో ఆయన చేరుకొని బాధ్యతలు స్వీకరించి మీడియా సమావేశం నిర్వహించి ఆయన మాట్లాడారు. ఏజెన్సీలో ప్రజారక్షణకై కృషి చేస్తానని మావోయిస్టు ప్రలోభాలకు గిరిజనులు గురికా వద్దని ఏటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్టమైన చర్యలు చేపడతామని ఆయన పేర్కొన్నారు. గిరిజన ప్రజలు ఎటువంటి అసాంఘిక కార్యకలాపాలకు గురికా వద్దని ఆయన సూచించారు. అంతకుముందు మోదకొండమ్మ అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సీఐ సుధాకర్, సత్యనారాయణ, అరకు సీఐ రుద్ర శేఖర్ ఎస్ఐలు సిబ్బంది పాల్గొన్నారు.

## మ్యుటేషన్ల ప్రక్రియ జాప్యం చేయకండి : కలెక్టర్

**విశాలాంధ్ర-పాడేరు:** మ్యుటేషన్ల ప్రక్రియ జాప్యం చేయకుండా ఈనెల 3 వ తేదీ లోగా పూర్తిచేయాలని కలెక్టర్ సుమిత్ కుమార్ రెవెనూ అధికారులను ఆదేశిం చారు. బుధవారం తరువాత మ్యుటేషన్లు పెండింగ్ ఉంటే ఉపేక్షించనని హెచ్చరించారు. సోమవారం 22 మండలాల రెవెన్యూ అధికారులు, సర్వే అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. భూముల రీసర్వే, మ్యుటేషన్లు, పివిటిజి ఓటర్ల నమోదు, ఫారం 6 సేకరణ, ఎస్సైన్మెంట్ భూముల నివేదికలు పై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పౌరలకు సత్వర సేవలందించాలని ఆదేశించారు. జనన మరణ ధృవీకరణ పత్రాలు, భూముల మ్యుటేషన్ల ప్రక్రియ వేగంగా పూర్తి చేయాలని సూచించారు. రీ సర్వే లక్ష్యాలను నిర్దేశించిన గడువులోగా పూర్తి చేయాలని చెప్పారు. వెక్టరైజేషన్ ఏ మేరకు పూర్తి చేసారో వి ఆర్ ఓలు, సర్వేయర్లతో తాహశీల్దారులు సమీక్షించాలని స్పష్టం చేసారు. ఈ వీడియో కాన్ఫరెన్స్లో జేసీ జె.శివ శ్రీనివాసు, పాడేరు, రంప చోడవరం ఐటిడిఏ పి.ఓలు వి. అభిషేక్, సూరజ్ గనోరే, డి ఆర్ ఓ పి. అంబేద్కర్, సర్వే సహాయ సంచాలకులు వై. మోహన రావు, సర్వే ఇన్స్పెక్టర్ ఎస్. నాగేశ్వరరావు, 22 మండలాల తాహశీల్దారులు, సర్వేయర్లు తదితరులు పాల్గొన్నారు.

## బంగారమ్మ తల్లి జాతర పై సమీక్ష

**విశాలాంధ్ర-యస్. రాయవరం :** ఈ నెల 9తేదిన రేవుపోలవరం గ్రామంలో జరిగే బంగారమ్మ తల్లి జాతర ఏర్పాట్లపై మండల అధికారులు సమీక్ష నిర్వహించారు. సోమవారం స్థానిక సచివాలయం లో ఏర్పాటు చేసిన సమావేశంలో జాతర రోజు చేసే కార్యక్రమాలు, పారిశుధ్యం, తాగునీరు, పోలీసు బందోబస్తు ఏర్పాటు తదితర అంశాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ శ్యామ్, ఎంపిడిఓ రామచంద్రమూర్తి, నక్కపల్లి సిఐ వి. నారాయణరావు, ఎస్సై ప్రసాదరావు, సర్పంచ్ మల్లే లోవరాజు, ఎంపిటిసి చోడిపల్లి అప్పన్న తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కార్మికుల దినోత్సవం

**విశాలాంధ్ర-కొయ్యూరు:** మేడే కార్మికుల దినోత్సవ వేడుకలను మండల కేంద్రంలో సిఐటియు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. సిటు నేత అప్పలనాయుడు, అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు ముత్యాలమ్మ అచ్చియమ్మల ఆధ్వర్యంలో జెండాను ఆవిష్కరించారు. కార్మికుల ఐక్యత వర్ధిల్లాలి అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా అప్పలనాయుడు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా వ్యతిరేక విధానాలతో కార్మికులు కర్షకులకు తీరని అన్యాయం చేస్తున్నాయని ధ్వజమెత్తారు. కార్యక్రమంలో సిఐటియు మండల నేతలు జయలక్ష్మి చెన్నారావు మల్లేశ్వరరావు తదితరుల తో పాటు పలువురు అంగన్వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా మేడే వేడుకలు

**విశాలాంధ్ర-పాయకరావుపేట:** పాయకరావుపేట, తుని తాపీ పనివారుల సంఘం అధ్యక్షుడు మజ్జూరి నారాయణరావు ఆధ్వర్యంలో సంఘం కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా జెండా ఎగురవేశారు. ఈసందర్భంగా మజ్జూరి నారాయణరావు మాట్లాడారు. కార్యక్రమంలో మేకల సత్తిబాబు, చందా శ్రీనివాసరావు, కూండ్రపు చంటి, గౌరి తదితరులు పాల్గొన్నారు.

## రెపరెపలాడిన ఎరుపు జెండా

**విశాలాంధ్ర -నర్సీపట్నం (గొలుగొండ):** గొలుగొండ మండలం కృష్ణదేవి పేట గ్రామంలో శ్రీ విశ్వజ్యోతి భవన నిర్మాణ కార్మిక సంక్షేమ సేవా సంఘం ఆధ్వర్యంలో 137వ మేడే దినోత్సవం జరిగింది. విపరీతంగా కురుస్తున్న వర్షంలో కార్మికులు ఉత్సాహంగా పాల్గొన్నారు. సంఘ నాయకుడు ఏఐటీయూసీ జెండా ఆవిష్కరించారు. ఏజెన్సీ లక్ష్మీపురం గ్రామంలో లక్ష్మీ గణపతి శ్రీ అల్లూరి సీతారామరాజు భవన నిర్మాణ కార్మిక సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో మే డే ఉత్సవాలు జరిగాయి. ఈ సందర్భంగా సంఘ సీనియర్ సభ్యుడు అనిశెట్టి రాములు ఏఐటియుసి జెండాను ఆవిష్కరించి కార్మిక లోకానికి మేడే విశిష్టతను తెలియజేశారు.

## కార్మికుల సంక్షేమమే సిపిఐ పార్టీ లక్ష్యం



**చింతపల్లి:** కార్మిక రంగాల సంక్షేమం కోసం, కార్మికుల పక్షాన నిలిచి ఉద్యమించే పార్టీ సీపీఐ అని పార్టీ మండల కార్యదర్శి పేట్ల పోతురాజు అన్నారు. 137వ కార్మిక దినోత్సవం(మే డే)వేడుకలను చింతపల్లిలో సోమవారం ఘనంగా నిర్వ హించారు. పోతురాజు ఆధ్వర్యంలో నిర్వహించిన మే డే కార్యక్రమాన్ని ఆ పార్టీ నాయకులతో కలిసి పార్టీ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యుడు షేక్ రహిమాన్, చింతపల్లి మాజీ సర్పంచ్ గంజారి రమణ, ఇర్ల అప్పారావు, అరిగెల అప్పలనాయుడు, అధిక సంఖ్యలో పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

**మాకవరపాలెం:** మాకవరపాలెం మండలం జంగాలపల్లి గ్రామంలో మండల సిపిఐ కార్యదర్శి పాలపర్తి తాతబ్బాయి ఆధ్వ ర్యంలో సోమవారం మేడే వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో జంగాలపల్లి శాఖా కార్యదర్శి ఎత్తుల రాజు, మండల కార్యవర్గ సభ్యురాలు వంటాకుల భవాని, చంద్రయ్యపాలెం శాఖ కార్యదర్శి బాలం గంగరాజు, ఉలంపర్తి బంగారయ్య, సిపిఐ కార్యకర్తలు పాల్గొన్నారు.



**చీడికాడ:** మండలంలోని వరాహపురం గ్రామంలో గంగా భవాని భవననిర్మాణ సంఘం ఆధ్వర్యంలో మేడేవేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో సిఐటియు మండలకార్యదర్శి రొంగాలి దేముడునాయుడు పాల్గొన్నారు. ఈ సందర్భంగా దేముడునాయుడు మాట్లాడుతూ కార్మికులందరూ కలిసి పోరాటాలు చేస్తే ఏ సమస్యకైనా పరిష్కారం ఉంటుందన్నారు కార్యక్రమంలో సంఘం మండలఅధ్యక్షులు రామరాజు శ్రీను అచ్చుబాబు రామకృష్ణ గంగరాజు తదితరులు పాల్గున్నారు

**చింతపల్లి:** కార్మికుల పర్వదినం మేడే అని తాపీ పనివారల సంఘం చింతపల్లి మండల అధ్యక్షుడు దూరి రామకృష్ణ అన్నారు. ఏఐటీయూసీ ఆధ్వర్యంలో నిర్వహించిన మేడే వేడుకల్లో పాల్గొన్న ఆయన ఏఐటీయూసీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం కార్మికులను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. కార్యక్ర మంలో తాపీ పనివారాల సంఘం కార్యదర్శి మణికంత, కోశాధికారి అప్పారావు, గోకాడ సత్యనారాయణ, చిన్నబ్బాయి, పాపారావు, లక్ష్మణరావు, అధిక సంఖ్యలో తాపీమేస్త్రి లు పాల్గొన్నారు.





**మధురవాడ:** సిపిఐ మధురవాడ ఏరియా పార్టీ ఆధ్వర్యంలో మేడె సందర్భంగా మధురవాడ ఏరియా లో వాడవాడలా అరుణ పతాకాలు రెపరెపలాడాయి. మధురవాడ సీపీఐ కార్యాలయం వద్ద ఏరియా కార్యదర్శి వాండ్రాసి సత్యనారాయణ జెండా ఎగరవేసారు.అదే విధంగా నగరం పాలెం లో ఎమ్ సంధ్య కుమారి ,శివ శక్తి నగర్ లో కేశవయ్య ,పాత మధురవాడ లో కె కుమార్ మల్లయ్యపాలెంలో త్రినాధ్, హై స్కూల్ వద్ద ముఠా కార్మికులు మేస్త్రీ ఎమ్ బంగారయ్య అరుణ పతాకాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో సిపిఐ నాయకులు ఎమ్ ఎ భేగం, పి కాంతమ్మ, రాము, అప్పల రాజు, సోమరులు, అప్పన్న, రాంబాబు అధిక సంఖ్యలో ముఠా కార్మికులు పాల్గొని,స్థానికులు పాల్గొన్నారు.



**చింతపల్లి :** కేరళ తరహా సగటు కార్మికుడికి రోజువారి వేతనం 600 దేశ వ్యాప్తంగా ఎందుకు అమలు చేయరని సిఐటియు అల్లూరి జిల్లా అధ్యక్షులు బోనంగి చిన్నయ్య పడాల్ కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. మేడే ను పురస్కరించుకొని మండలంలోని కాఫీ కార్మికులు నివాసం ఉంటున్న వంగసార కాలనీలో కార్మికులచే జోరు వాన సైతం లెక్కచేయకుండా మేడే సిఐటియు జెండాను కాఫీ కార్మిక సంఘం మాజీ జిల్లా అధ్యక్షులు ఎన్ కనకవల్లి ఆవిష్కరించారు. అనంతరం బిస్కెట్లు ,చాక్లెట్లు పంచుకున్నారు ఈ కార్యక్రమంలో కాఫీ కార్మిక సంఘం మాజీ అధ్యక్షులు కనకవల్లి, సరస్వతి జయ, ప్రియ, కాఫీ కార్మికులు పాల్గొన్నారు.

**చోడవరం:** కార్మిక, కర్షకులు తమ హక్కులను రక్షించుకునేందుకు ఏకతాటిపై ఉద్యమించాల్సిందేనని సీపీఐ జిల్లా సమితి సభ్యుడు రెడ్డిపల్లి అప్పలరాజు అన్నారు. సిపిఐ, ఏ.ఐ.టి.యు.సి, అనుబంధ ప్రజా సంఘాలు ఆధ్వర్యంలో మే డే వేడుకల సోమవారం చోడవరంలో ఘనంగా నిర్వహించారు. కళాశాల సంఘం రిక్షా కార్మిక సంఘం మోటార్ కార్మిక సంఘం ఆటో కార్మిక సంఘం ఆధ్వర్యంలో పాత బస్టాండ్ మోటర్ వర్కర్స్ యూనియన్ కార్యాలయం వద్ద ఏఐటీయూసీ జెండాను కామ్రేడ్ కామిరెడ్డి సత్యనారాయణ ఆవిష్కరించారు. రైతు కూలీ, భవన నిర్మాణ కార్మికులు ఐకమత్యంగా తమ హక్కులను సాధించుకోవాలని ఏ.ఐ.ఎఫ్.టి.యు.(న్యూ) నాయకుడు అయితిరెడ్డి అప్పలనాయుడు అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో పలువురు ప్రశంగించారు. ఓ.పి.డి.ఆర్ నాయకులు కె. గౌరీ శంకర్, స్త్రీ విముక్తి సంఘటన జిల్లా కన్వీనర్ ఓ.లక్ష్మీ కుమారి, రైతు కూలీ సంఘం సభ్యులు పైలా రమేష్, పి.డి.ఎస్.ఓ జిల్లా నాయకులు ఎస్. రుద్రి, మహిళా సమాఖ్య జిల్లా ఉపాధ్యక్షురాలు గోవాడ కనకమహాలక్ష్మి, కమ్యూనిస్ట్ పార్టీ అనుబంధ సంఘాలైన కళాసీలు, రిక్షా కార్మి కులు, మోటార్ కార్మికులు, తోపుడు బళ్ల సంఘాల నేతలు, నేమాల హరి, నాగిరెడ్డి ఈశ్వరరావు, చొక్కా శ్రీకాంత్, రెడ్డ అప్పారావు, కిల్లి లక్ష్మయ్య, ఎడ్ల శ్రీను గోవాడ శంకర్, సీత హరిబాబు, సానిబోయిన అప్పారావు నేమల నరిసింగరావు, పాల్గొన్నారు.



**దేవరాపల్లి:** మండల కేంద్రంలో సిపిఐ ఆధ్వర్యంలో మేడే ఉత్సవాలు సిపిఐ జిల్లా సమితి సభ్యులు వేమల కన్నబాబు, దేవరాపల్లి మండల సిపిఐ కార్యదర్శి గరికిన రాజు అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జి.మల్లేష్, కె.చీరంజివి, ఆర్.రామారావు తదితరులు పాల్గొన్నారు.

**అనకాపల్లి:(మునగపాక):** మండలంలో ఉమ్మలాడు గ్రామం లో ఏఐటియుసి ఆధ్వర్యంలో మేడే ఉత్సవాలు ఘనంగా జరిగాయి. శ్రీ దుర్గా దేవి తాపీ మేస్త్రీ సంఘం (ఏఐటీయూసీ) ఆధ్వర్యంలో మేడే ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఏఐటియుసి అనకాపల్లి జిల్లా కన్వీనర్ వైఎన్ భద్రం అధ్యక్షతన జరిగిన సభలో అసిస్టెంట్ లేబర్ కమిషనర్ అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ బాలకృష్ణ తదితరులు పాల్గొని మాట్లాడారు. ఈ సభలో గ్రామ సర్పంచ్ శరడం రామకృష్ణ, మాజీ ఎంపిటిసి సత్తిబాబు, సంఘం అధ్యక్ష కార్యదర్శులు మల్ల ఈశ్వరరావు, సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు అనకాపల్లి మండల ఏఐటియూసీ నాయకులు శ్రీరామదాసు అబ్బులు, చెల్లూరు నాగరాజు, శంకర్రావు అధిక సంఖ్యలో భవన నిర్మాణ కార్మికులు పాల్గొని సహబంతి భోజనం చేశారు వర్షాన్ని సైతం లెక్కచేయకుండా మేడే సంబరాలు జరుపుకోవడం విశేషం

**రాంబిల్లి:** మండలంలో కొత్తపట్నం,నేవీ గేట్,రాంబిల్లి, వై.లోవ, వెంకటాపురం,అప్పారాయుడుపాలెం,మామిడివాడ కేంద్రాల్లో సిఐటియు ఆధ్వర్యంలో వర్షాన్ని సైతం లెక్కచేయకుండా సోమవారం నాడు మొత్తం 8 ప్రాంతాల్లో మే డే సందర్భంగా జెండాను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు,మండల కార్యదర్శి జి.దేముడునాయుడు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పలు కార్మిక చట్టాల పైన, వేతనాల అమలుపై పలు విమర్శలు చేశారు.అనంతరం జెండా ఆవిష్కరణ సందర్భంగా కోలాటం, ఆటలు, పాటల కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎన్ ఎ ఓ బి కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ సభ్యులు, లారీ డ్రైవర్లు,ముఠా కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

**కె.కోటపాడు:** మండలంలోని కింతాడ పంచాయతీ శివారు కూండ్రపువానిపాలెం గ్రామంలో సోమవారం భవన నిర్మాణ కార్మికులు మే డే జరుపుకున్నారు. శ్రీ రావాలమ్మ తాపీ మేస్త్రీల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో శ్రీ రావాలమ్మ బిల్డింగ్ కన్స్ట్రక్షన్స్ యజమాని కన్నూరు సూర్యనారాయణ(సూరిబాబు) జోగన్నపాలెం, గంగాభవానీపాలెం, కూండ్రపువానిపాలెం, రామచంద్రపురం, మెరకరామచంద్రపురం, బొట్టవానిపాలెం తదితర గ్రామాలకు చెందిన కార్మికులకు మిఠాయిలు, శీతలపానీయాలు, తిను బండారాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో సంఘం సభ్యులు కశిరెడ్డి అప్పారావు, బండారు ఎర్రిబాబు, బండారు ఈశ్వరరావు, కళ్లెంపూడి దేముడు బాబు,కన్నూరు దేముడు,చుక్క దేవుళ్ళు, గోగాడ దేముళ్లు, బండారు అచ్చింనాయుడు, కూండ్రపు శ్రీను, కశిరెడ్డి అప్పారావు(పరవాడ), కుబిరెడ్డి నరసింహమూర్తి, దుంగల నరసింహమూర్తి, కూండ్రపు అర్జున, పైల దేముడుబాబు(ఎర్రోడు), కశిరెడ్డి చినబాబు, ఇస్సారపు దేముడు, కళ్లెంపూడి గణేష్ తదితరులు పాల్గొన్నారు. ..

**రాజవొమ్మంగి:** మేడే దినోత్సవాన్ని సిఐటియు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వ హించారు. స్థానిక శ్రీ విఘ్నేశ్వర తాపీ మేస్త్రీల సంఘం సమావేశ మందిరం లో సిఐటియు జెండాను సిటూ జిల్లా ఉపాధ్యక్షులు పిరామరాజు, నాయకులు అచ్చారావు, వెంకటలక్ష్మి, తదితరులు ఆవిష్కరించారు. గ్రామ పురవీధుల్లో ర్యాలీ నిర్వ హించి కార్మికుల ఐక్యత వర్ధిల్లాలంటూ నినదించారు. ఈ సందర్భంగా సిటూ నాయకులు శ్రీను, వీరబాబు, అచ్చా రావు, వెంకటలక్ష్మి, రాంబాబు, అంగన్వాడీ, తాపీ మేస్త్రీ, ఎలక్ట్రికల్, కార్పెంటర్ యూనియన్ నాయకులు రామకృష్ణ, శ్రీను,నాగు, ప్రసాద్, రమణి, కుమారి, రత్నం, వీరయ్యమ్మ తదితరులు పాల్గొన్నారు.



**కూర్మన్నపాలెం:** జీవీఎంసీ 87 వార్డు వడ్లపూడి నిర్వశిత కాలనీలో మే డే వేడుకలు ఘనంగా జరిగాయి.శ్రీ రామ భవన నిర్మాణం కార్మిక సంఘం ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకల్లో సిఐటీయు నాయకులు కె. ఎం.శ్రీనివాస్ వైసీపీ సీనియర్ నాయకులు వి.వి.ఎస్ యమ్ రాజా,మాడిశ అప్పలరాజు లు పాల్గొని జండా ఎగురవేశారు. కార్యక్రమంలో మాడిశ అప్పలరాజు ,సంఘం సభ్యులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

**రావికమతం:** సిపిఐ పార్టీ మండల కార్యదర్శి జోగురాజ ఆధ్వర్యంలో మండలంలో జాతీయ కార్మిక దినోత్సవం సందర్భంగా మేడే వేడుకలను జి. చీడిపల్లి గ్రామంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు జీడిపల్లి జోగారావు, పులకండం శ్రీను, సేనాపతి శ్రీను, మహిళలు ఉపాధి కూలీలు పాల్గొన్నారు.

## మేడే సందర్భంగా మోటార్ వాహన చట్టాలపై అవగాహన

**విశాలాంధ్ర -యలమంచిలి రూరల్ :** 137వ మే డే సందర్భంగా యలమంచిలి లో సీనియర్ సివిల్ జడ్జ్ సాయికుమారి ఆధ్వర్యంలో ఆటోడ్రైవర్లకు పలు కార్మిక చట్టాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎజిపి డి.వెంకట్రావు, న్యాయవాదులు, ఎఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి జి.ఏసుదాస్,ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో 192 స్కిల్స్, పారిశ్రామిక హబ్స్ ఏర్పాటు

- పరిశ్రమలు ఐటీ శాఖ మంత్రి జి.అమర్నాథ్
- 55 మంది రేబాకపాలిటెక్నిక్ విద్యార్థులకు నియామక పత్రాలు అందజేత

**విశాలాంధ్ర బ్యూరో - అనకాపల్లి :** విద్యావంతులైన యువతకు సొంత జిల్లాలోనే ఉద్యోగాలు ఉపాధి లభించబోతున్నదని పరిశ్రమలు, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మంత్రి గుడివాడ అమర్నాథ్ తెలిపారు. సోమవారం మండలంలోని రేబాక ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో నిర్వహించిన 'ఉద్యోగ విజయోత్సవం'(జాబ్ అచివర్స్ డే) కార్యక్రమంలో ఆయన వివిధ కంపెనీలలో ప్లేస్మెంట్ పొందిన విద్యార్థినీ విద్యార్థులకు నియామక పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. రాష్ట్రంలో 192 స్కిల్ హబ్స్ పారిశ్రామిక హబ్స్ ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. జిల్లాలో ఇప్పటికే పరవాడ, అచ్యుతాపురం లలో పారిశ్రామిక వాడలు ఉండగా త్వరలో అనకాపల్లి దగ్గర కోడూరు, నక్కపల్లిలలో పారిశ్రామిక కారిడార్లు రూపొందుతాయన్నారు. ఆరు నెలల్లో కోడూరు దగ్గర ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటు అవుతుందని, తరువాత ఆటోనగర్ నిర్మాణం కూడా జరుగుతుందని వెల్లడించారు. అనకాపల్లి ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ప్రతిభావంతులైన విద్యార్థులను అందిస్తున్నదని, కళాశాలకు ఎన్.బి.ఏ. గుర్తింపు కూడా వచ్చిందని ప్రశంసించారు. అచ్యుతాపురంలో గ్రీన్ హైడ్రోజన్ పార్క్, నక్కపల్లి చుట్టుపక్కల పెట్రో కెమికల్ పరిశ్రమలు రూపుదిద్దుకుంటాయన్నారు. మూడవ తేదీన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి భూమి పూజ చేసే అదాని కంపెనీలో రూ. 25 వేల ఐటీ ఉద్యోగాలు లభిస్తాయన్నారు. రూ. 17 వేల కోట్లతో ఐటీ ఇండస్ట్రియల్ పార్కును నెలకొల్పుతారన్నారు. అనకాపల్లి ఎంపీపీ గొర్లె సూరిబాబు మాట్లాడుతూ. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి విద్యా రంగానికి పెద్దపీట వేస్తున్నారని, అందరికీ ఆర్థికంగా సహాయం అందిస్తున్నారని చెప్పారు. పేద విద్యార్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకొని రాష్ట్రానికి మంచి పేరు తేవాలని కోరారు. రానున్న కాలంలో అనకాపల్లి సబ్బవరం మండలాల మధ్య పారిశ్రామికీకరణ చెందుతుందని తెలిపారు. అనంతరం ప్రిన్సిపాల్ మంత్రివర్యులు సన్మానించి జ్ఞాపికను బహూకరించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఐ. వి. ఎస్. ఎస్. శ్రీనివాసరావు, రేబాక సర్పంచ్ సన్యాసమ్మ, లెక్చరర్లు, సిబ్బంది విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సత్యనారాయణ స్వామి వార్షిక కళ్యాణం

**విశాలాంధ్ర - నర్సీపట్నం :** శ్రీ సత్యనారాయణ స్వామి వారి వార్షిక కళ్యాణ మహోత్సవం వైశాఖ శుద్ధ ఏకాదశి నాడు ఉత్తర వాహిని దగ్గర వేంచేసియున్న శ్రీ సత్యనారాయణ స్వామి దేవస్థానములో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త శెట్టి బ్రహ్మ లింగేశ్వర మోహన్ బాబు, మరియు ప్రముఖ న్యాయవాది మెట్టా ప్రభాకర్ దంపతులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం ఆలయ అర్చకులు పెరివిల్లి భద్రాచల రామం ఆధ్వర్యంలో జరిగింది కళ్యాణం విశిష్టతను అర్చకులు తెలియజేశారు కార్యక్రమంలో అర్చకులు రేజేటి ఆదిశేషు పాల్గొన్నారు.

## యతిరాజుల అధ్వర్యంలో సుబ్బారెడ్డి జన్మదిన వేడుకలు

**విశాలాంధ్ర - పెందుర్తి :** టీటీడీ చైర్మన్, ఉత్తరాంధ్ర వైస్సార్సీపీ పార్టీ రీజనల్ కో ఆర్డినేటర్ వైవీ సుబ్బారెడ్డి జన్మదిన వేడుకలు ఆ పార్టీ నగర అధికార ప్రతినిధి, నాయుడుతోట హెల్పింగ్ హేండ్స్ స్వచ్ఛంధ సంస్థ వ్యవస్థాకులు యతిరాజుల నాగేశ్వరావు సోమవారం ఘనంగా నిర్వహించారు. పెందుర్తి నియోజకవర్గ పరిధిలోని 94 వ వార్డు అప్పలనరసింహ నగర్ వైస్సార్సీపీ పార్టీ కార్యాలయంలో కేకు కత్తిరించి పార్టీ నాయుకులు, కార్యకర్తలకు నాగేశ్వరావు పంపిణీ చేసారు. అలాగే కాలనీ పరిధిలోని పలువురు మహిళలకు చీరలు పంచిపెట్టారు. వృద్దులకు పండ్లు, రొట్టెలు అందించారు. ఈ సందర్భంగా నాగేశ్వరావు మాట్లాడుతూ సుబ్బారెడ్డి పుట్టినరోజు వైసీపీ శ్రేణులందరికీ పండుగేనన్నారు. సౌమ్యులు, సహనశీలి అయిన సుబ్బారెడ్డి మరెన్నో పండుగలు జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కార్యకర్తలు కంచిపాటి జగదీష్ కుమార్, డి.ప్రకాశ్, జావాన శంకర్, వంకర అప్పారావు, రామారావు, లక్ష్మి తదితరులు పాల్గున్నారు.

## పూర్వ విద్యార్థుల అపూర్వ కలయిక

**విశాలాంధ్ర - కోటవురట్ల :** కోటవురట్ల ప్రభుత్వ హైస్కూల్లో (2002) పదవ తరగతి చదివిన విద్యార్థులు ఆదివారం ఆత్మీయంగా ప్రభుత్వ హైస్కూల్లో కలుసుకున్నారు. చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తుకు తెచ్చుకుంటూ ఒకరి యోగక్షేమాలు మరొకరు అడిగి తెలుసుకున్నారు. తమ స్నేహితుల్లో వెనుకబడిన వారికి అన్ని రకాలుగా సహా సహకారాలు అందించడానికి తీర్మానించుకున్నారు. అల్లు అర్జున్ రావు ఆర్థిక సహాయంతో ప్రభుత్వ హైస్కూల్లో సరస్వతి దేవి విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ వాసు, ఎండి దస్తగిరి, కెవి ఆచారి, నరేష్ డి రామరాజు తోపాటు అనేకమంది పూర్వపు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## జె ఈ ఈ మెయిన్స్ 2023లో వైజాగ్‌కు చెందిన ఆకాష్ బైజూస్ విద్యార్థులు

**విశాలాంధ్ర - విశాఖ సిటీ :** వైజాగ్‌కు చెందిన ఆకాష్ బైజూస్‌కు చెందిన ముగ్గురు విద్యార్థులు మొత్తం 99 పర్సంటైల్ మరియు అంతకంటే ఎక్కువ సాధించారు. జాయింట్ ఎంట్రన్స్ ఎగ్జామినేషన్ మెయిన్ 2023 ఫలితాలు ఇటీవల ప్రకటించబడ్డాయి. ఆకాష్ లో విద్యనభ్యసిస్తున్న కాకరపార్టీ శ్రీరామ శ్రీకర్ 99.49, పి. తరుణ్ కుమార్ 99.03, డి.మణిదీప్ 99.01 సాధించారు. ప్రపంచంలోనే గుర్తింపు పొందిన ఐఐటీ జేఈఈని ఛేదించే తరగతి గది కార్యక్రమంలో విద్యార్థులు ఆకాష్ బైజూస్‌లో చేరారు.కష్టతరమైన ప్రవేశ పరీక్ష. జేఈఈలో టాప్ పర్సంటైల్‌ల ఎలైట్ లిస్ట్‌లో తమ ప్రవేశాన్ని వారు ఆపాదించారు. ఇన్స్టిట్యూట్ నుండి కంటెంట్ మరియు కోచింగ్ లో మేము తక్కువ వ్యవధిలో వివిధ సబ్జెక్టులలో అనేక భావనలను గ్రహించే విధంగా తీర్చి దిద్దారు. . విద్యార్థులను అభినందిస్తూ, ఆకాష్ బైజుస్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ అభిషేక్ మహేశ్వరి మాట్లాడుతూ "విద్యార్థులందరి ఆదర్శప్రాయమైన ఘనతను మేము అభినందిస్తున్నాము అన్నారు.

## 3న సీఎం జగన్ పర్యటనను విజయవంతం చేయాలి

కలెక్టరు డా.ఎ.మల్లిఖార్జున

**విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం :** 3వ తేదీన జిల్లాలో రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతం గావించాలని జిల్లా కలెక్టరు జిల్లా అధికారులకు సూచించారు. సోమవారం ఉదయం కలెక్టరు, జాయింట్ కలెక్టర్ కె.ఎస్.విశ్వనాధన్, జి.వి.ఎం.సి కమిషనర్ సి.ఎం.సాయికాంత్ వర్మ లతో కలిసి జిల్లా అధికారులతో ఈ నెల 3వ తేదీన ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లుపై కలెక్టరేట్ లో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భముగా కలెక్టరు మాట్లాడుతూ హిల్ నెం 4 పై శంఖుస్థాపన కార్యక్రమానికి అవసరమైన ఏర్పాట్లు గావించాలని వి.ఎం.ఆర్.డి.ఎ. అధికారులను ఆదేశించారు. శంఖుస్థాపన ఫలకాన్ని సిద్ధం గావించాలని, ఎల్ఇడి స్క్రీన్, ఇంటర్నెట్ ఏర్పాట్లును గావించాలని ఎస్ఐసి అధికారులను ఆదేశించారు. కార్యక్రమానికి హాజరుతున్న ప్రజాప్రతినిధులకు, అధికారులకు సిటింగ్, ప్రజెంటేషన్ ఏర్పాట్లును గావించాలన్నారు. విధ్యుత్తు అంతరాయము లేకుండా అవసరమైన జనరేటర్లు, ఏర్పాటు గావించాలన్నారు. వాహనాలకు పార్కింగ్ ఏరియాను సిద్ధం చేయాలన్నారు. హెలిప్యాడ్ వద్ద నిబంధనల ప్రకారము అవసరమైన ఏర్పాట్లు గావించాలన్నారు. అంబులెన్స్‌ను, అసరమైన వైద్యులు, సిబ్బందిని ఏర్పాటు గావించాలని వైద్యాధికారులను ఆదేశించారు. ముఖ్యమంత్రి పర్యటనకు అవసరమైన వాహనాలను సిద్ధం చేయాలని రవాణా శాఖ అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి శ్రీనివాసమూర్తి, ఆర్ డి ఓ హూసేన్ సాహెబ్, వి.ఎం.ఆర్.డి.ఎ జిల్లా వైద్యాధికారి, రవాణా శాఖ అధికారులు, ఎ.పి.ఇ.పి.డి.సి.ఎల్ ఇంజనీర్లు, ఎస్.ఇ.ఆర్అండ్‌బి తదితరులు హాజరయ్యారు.

## 15వ ఆర్థిక సంఘ నిధుల ప్రాజెక్టు పనులను పరిశీలించిన కమిషనర్

**విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం :** విశాఖ నగరంలో మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ 15వ ఆర్థిక సంఘం నిధులతో చేపట్టిన పలు రోడ్ల అభివృద్ధి పనులను, పూర్తి కావల్సిన పనులను జివిఎంసి కమిషనర్ సిఎం సాయికాంత్ వర్మ, ప్రాజెక్ట్ ఇంజనీరింగ్ అధికారులతో కలిసి సోమవారం పరిశీలించారు. ఈ రోడ్ల పనుల పరిశీలనలో ముందుగా కమీషనర్ సంపత్ వినాయక టెంపుల్ రోడ్డు, జివిఎంసి మెయిన్ ఆఫీస్ నుండి పాత జైల్ రోడ్డు జంక్షన్, జగదాంబ జంక్షన్ నుండి వయా వైజాగ్ సెంట్రల్ జంక్షన్, పూర్ణ మార్కెట్, కురుపాం మార్కెట్, పోస్ట్ ఆఫీస్ వరకు రోడ్లను, ఫుట్ పాత్‌లను పరిశీలించారు. అనంతరం ద్వారకా నగర్ జంక్షన్ నుండి గురుద్వార్ జంక్షన్, శంకర్ మఠం రోడ్డు, మాధవధార మెయిన్ రోడ్, ఎన్ఎస్టిఎల్ గేట్ నుండి పిఎఫ్ ఆఫీస్ వరకు రోడ్లను పరిశీలించారు. పూర్తి కావాల్సిన పనులను త్వరితగతిన పూర్తి చేయవలసిందిగా ప్రాజెక్ట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వి.వెంకటేశ్వరరావుకు కమిషనర్ ఆదేశించారు. ఈ పరిశీలనలో గురుద్వార్ జంక్షన్ సమీపంలో రోడ్డుపై టిఫిన్ బండితో వ్యాపారం చేస్తున్న వ్యాపారిని మందలించి, ఇకపై రోడ్డుపై వ్యాపారాలు చేయకూడదని, మీ షాపులలో మాత్రమే వ్యాపారం చేసుకోవాలని కమిషనర్ సూచించారు. ఈ పరిశీలనలో ప్రాజెక్ట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వి.వెంకటేశ్వరరావు, డిఈఈ జి. శ్రీనివాస రాజు, ఏఈలు ఈశ్వర్ గుప్తా, శివ తదితరులు పాల్గొన్నారు.

## గుర్తు తెలియని వాహనం ఢీకొని వ్యక్తి మృతి

**విశాలాంధ్ర - కశింకోట :** గుర్తుతెలియని వాహనం ఢీ కొని ఒకరు మృతి మరో ఇద్దరు పరిస్థితి విషయంగా వుంది. పోలీసులు చెప్పిన వివరాల ప్రకారం కశింకోట మండలం తీడ గ్రామానికి చెందిన అడిగర్ల పెద గంగరాజు, లాలం గంగాధర్, గోవాడ వినోద్ ఈ ముగ్గురు ఎలమంచిలి నుండి అనకాపల్లి వైపు బుల్లెట్ మోటార్ సైకిల్ పై వెళుతుండగా వెనక నుండి గుర్తు తెలియని వాహనం జాతీయ రహదారి నూతన గుంట పాలెం జంక్షన్ వద్ద వెనుక నుండి గుర్తు తెలియని వాహనం ఢీకొనడంతో అడి గర్ల పెద్ద గంగరాజు (31) తలకి బలమైన గాయం తగలడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. మరో ఇద్దరు పరిస్థితి విషమంగా ఉంది. అని స్థానిక పోలీసులు తెలిపారు. ఇద్దరూ ప్రస్తుతం చదువుకుంటున్నారు. మృతి చెందిన గంగరాజు మృతదేహాన్ని అనకాపల్లిలో వంద పడకల ఆసుపత్రిలో పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని వారి కుటుంబం అప్పగిస్తాం అన్నారు స్థానిక పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## పి.వి.వి. ప్రసాదరావు పట్నాయక్‌కి ఘన సత్కారం

**విశాలాంధ్ర - భీమిలి :** వెల్లంకిలో గ్రామంలో బిజేపి నాయకులు కార్యకర్తలు ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా బిజేపి రాష్ట్ర మెడికల్ సెల్ కన్వీనర్ రూపకుల రవి కుమార్ గారు బిజెపి రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ ఉప్పాడ అప్పారావు,మాట్లాడుతూ నూతనంగా బిజేపి కిసాన్ మోర్చ విశాఖ జిల్లా అధ్యక్షులు పదవి వచ్చినందుకు ఘనంగా సత్కరించడం జరిగిందని,గతంలో ఆనందపురం మండలంలో బిజేపి మండల అధ్యక్షులుగా,కిసాన్ మోర్చా విశాఖ జిల్లా ప్రధాన కార్యదర్శిగా, కిసాన్ మోర్చా ఉత్తరాంధ్ర జోన్ సోషల్ మీడియా కన్వీనర్ గా బిజేపి పార్టీకి ఉత్తరాంధ్ర స్థాయిలో సేవలు అందించారని, మాట్లాడారు, ఈ సందర్భంగా బిజేపి మండల పార్టీ అధ్యక్షులు మీసాల రాము నాయుడు మాట్లాడుతూ, బిజేపి మండల పార్టీ అధ్యక్షులు స్థాయి నుండి, జిల్లా, ఉత్తరాంధ్ర స్థాయి వరకు,కిసాన్ మోర్చలో ఆయన సేవలు గుర్తించి కిసాన్ మోర్చ విశాఖ జిల్లా అధ్యక్షులు ఆనందపురం మండలంకి కేటాయించడం మా అందరికీ గర్వ కారణంగా ఉందని పి.వి.వి. ప్రసాదరావు పట్నాయక్ గారికి మరెన్నో ఉన్నత పదవులు ఆశించాలనే మాట్లాడారు. ఈ కార్యక్రమంలో భాగంగా సేవా సంస్థ కార్యదర్శి, డా.సురేశ్ మహంతి, డైరెక్టర్ వర్ధన్ మహంతి ఈ కార్యక్రమంలో భాగంగా ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు. బిజేపి నాయకులు పి.సాయి రమేష్, పి.కనక రావు, కె.వి.వి. సూర్య నారాయణ, పి.చిన్నా రావు, నిమ్మకాయల అప్పలరాజు బిజేపి కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## వైకాపా అవినీతి పాలనకు చరమగీతం పాడాలి

**విశాలాంధ్ర - చింతపల్లి :** వైకాపా అవినీతి పాలనకు చరమగీతం పాడే సమయం దగ్గరలోనే ఉందని తెలుగుదేశం పార్టీ అరకు పార్లమెంట్ కార్యనిర్వాహక కార్యదర్శి చల్లంగి జ్ఞానేశ్వరి అన్నారు. తెదేపా రాష్ట్ర పార్టీ, పాడేరు నియోజకవర్గ ఇన్చార్జి గిడ్డి ఈశ్వరి పిలుపు మేరకు జగనాసుర నేర చరిత అవినీతి రాక్షసుడు అనే కార్యక్రమాన్ని చింతపల్లిలో ఆ పార్టీ మండల అధ్యక్షుడు కిలో పూర్ణచంద్రరావు ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించారు. చింతపల్లి లోని ఝాన్సీ టెంట్ హౌస్ నుండి ప్రారంభమైన ర్యాలీ, పాత బస్టాండ్ కూడలి, అక్కడి నుంచి హనుమాన్ కూడలి వరకు వైకాపా ప్రభుత్వ పాలనకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ సీనియర్ నాయకుడు చల్లంగి లక్ష్మణరావు, ఏనుగుల సత్యనారాయణ, మండల ఉపాధ్యక్షుడు లక్ష్మణ్, శ్రీధర్, ఆనంద్, చినకాసిం వల్లి, నాగం నాయుడు, మంగు, స్వర్ణ లతో పాటు అధిక సంఖ్యలో పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే అవంతి చేతుల మీదగా ఇళ్ల పట్టాల పంపిణీ

**విశాలాంధ్ర - ఆనందపురం :** ఆనందపురం మండలం వేములవలస గ్రామ పంచాయతీలో సోమ వారం నవరత్నాల్లో భాగంగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి శ్రీకారం చుట్టిన పేదవాడి సొంత ఇంటి కల ప్రతి ఒక్కరికి ఇల్లు ఉండాలని సంకల్పంతో ఘనంగా ఇళ్ల పట్టాలను భీమిలి శాసనసభ్యులు ముత్తం శెట్టి శ్రీనివాసరావు పంపిణీ చేశారు ఈ సందర్భంగా శాసన సభ్యులు మాట్లాడుతూ కుల మత ప్రాంతీయ బేధం లేకుండా అన్ని పార్టీలవారికి అందించే విధంగా జగన్మోహన్ రెడ్డి తలపెట్టారని అందరికీ అందేలా ఏర్పాటు చేశారని తెలిపారు, ప్రతి గ్రామానికి 100 కోట్ల విలువైన ప్రభుత్వ ఆస్తిని జగనన్న ఇల్లులు రూపంలో అందిస్తున్నారని, ఇప్పటివరకు వేములవలస డెవలప్మెంట్ నిమిత్తం 14 కోట్ల రూపాయలు ఇచ్చారని, తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ట్రైనీ కలెక్టర్ మాధవి, తాసిల్దార్ లోకవరపు రామారావు, ఎంపీడీవో అడప లవరాజు ఇంచార్జ్ ముత్తం శెట్టి మహేష్ ,మండల పార్టీ అధ్యక్షులు బంక సత్యం, జడ్పిటిసి కోరాడ వెంకటరావు, వర్కింగ్ ప్రెసిడెంట్ మజ్జి వెంకట్రావు, ఎంపీపీ శారద ప్రియాంక, వైస్ ఎంపీపీలు పాండ్రంకి శ్రీను, బొట్ట రామకృష్ణ, ఎంపీటీసీ కోరాడ సూర్యకుమారి రాంబాబు, సోషల్ మీడియా కన్వీనర్ కోరాడ అప్పలస్వామి నాయుడు, మండల కన్వీనర్ గర్రెడ్డి శ్రీను, సర్పంచులు బి ఆర్ బి నాయుడు, లోడగల రమణ,కన్వీనర్లు కోన శ్రీనివాసరావు మహంతి శివాజీ, షినగం దామోదర్ రావు, మండల యూత్ ప్రెసిడెంట్ చందక. అప్పలస్వామి, హౌసింగ్ ఏఈ లోకనాథం, ఈవోపీఆర్ డి ఆంజనేయులు, పంచాయతీ సెక్రెటరీ నర్సింగరావు, విఆర్ఓ లక్ష్మి, సచివాల సిబ్బంది అధికారులు , తదితరులు పాల్గొన్నారు.

## మెరిట్ విద్యార్థికి ఘన సత్కారం

**విశాలాంధ్ర - పద్మనాభం :** మండలం వెల్లంకి గ్రామానికి చెంది కంచరాపు హారిక 2023 విద్యా సంవత్సరంలో,ఇంటర్మీడియట్, ఈస్టర్న్ విశాఖ జూనియర్ కళాశాల లో బైపిసి గ్రూప్ లో 1000 మార్కులకు 951 మార్కులు సాధించి నందుకు, శ్రీ శుభ బలరాం చారిటబుల్ సేవ ట్రస్ట్ చైర్మన్,బిజేపి విశాఖ జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు పి.వి.వి. ప్రసాదరావు పట్నాయక్ ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా మెరిట్ సర్టిఫికేట్ అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ,మన గ్రామ పంచాయతీ లో గతం లో మన గ్రామం లో విద్యార్థులు వైద్యరంగంలో డాక్టర్లుగా తయారయ్యారని గ్రామానికి ఎంతో పేరు తీసుకొచ్చారని ప్రస్తుతం వైద్య రంగంలో వైద్య కళాశాలలు పెరుగుతున్నాయని,ఎంతోమంది డాక్టర్లు అవసరమని మాట్లాడారు. వెల్లంకి గ్రామానికి మంచి పేరు వచ్చిందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు ఎంపీటీసీ సభ్యులు,పడాల అప్పలనాయుడు,నాయకులు, కొర్రయి తేజ,కంచరాపు కేశవ తాటిచెట్టి సురేష్,బోర శ్రీను మరియు విద్యార్థిని కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.తతత

## సంపద కంటే చదువు గొప్పది

**విశాలాంధ్ర - వి.ఆర్.పురం :** సంపద కంటే చదువు గొప్పదని, సంపద మనం కాపాడుకోవాలి చదువు మనల్ని కాపాడుతుందని ఏ ఎస్ డిఎస్ సంస్థ డైరెక్టర్ వి గాంధీబాబు పేర్కొన్నారు. ఎఎస్. డి ఎస్ సేవాపథం సంస్థ వారి సంయుక్తంగా 10వ తరగతి పైఉన్నత చదువులు చదువుతున్న విద్యార్థుల కోసం కెరీర్ గైడెన్స్ ప్రోగ్రాంను సోమవారం రేఖపల్లిలోని ఏ ఎస్. డి ఎస్ కార్యాలయంలో నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమములో ఉన్నత చదువుల ఆవశ్యకత గురించి విద్యార్థులకు ఉన్నత చదువులు, ఉద్యోగ అవకాశాలు మరియు వాటిని అందిపుచ్చుకునే మెలువకువల గురించి, వివరించి మరియు భవిష్యత్తులో ఉన్నత లక్ష్యాల గురించి, విద్యార్థులకు తెలియని విషయాలపై ట్రైనర్ శ్రీ రాజు గారు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సేవాపథం సంస్థ సభ్యులు శివ, పెంటయ్య, నరేష్, వాలంటీర్లు మరియు వివిధ కాలేజీలకు చెందిన 70 మంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## కొర్రాజుల కొలువు జాతర ప్రారంభం

**విశాలాంధ్ర - ఎటపాక :** ఎటపాక మండలం గొంది రాజు పేట గ్రామంలో ఆదివాసీల జాతరైన కొర్రాజుల కొలువు జాతర ఆదివారం వైభవంగా ప్రారంభమైంది 25 సంవత్సరాల పూర్వం ఇప్పటి ప్రాంతానికి చెందిన అప్పటి కోయదొరలు కొర్రాజుల దేవుడిని తీసుకువచ్చి ఆదివాసి దేవుళ్లను కొలుస్తున్నారు ఈ క్రమంలోనే ప్రతి రెండేళ్లకోసారి ఈ కొర్రాజుల కొలువు జాతర నిర్వహిస్తున్నారు ప్రధాన పూజారి కొమరం బొజ్జి ఆధ్వర్యంలో జాతర నిర్వహించబడుతూ ఉండగా అందులో భాగంగా ఈ ఏడాది జాతర నిర్వహించడంలో భాగంగా ఆదివారం ఉదయం పందిరి ముహూర్తం వేసి ఆలయ పందిరి ఏర్పాటు చేసిన ఆలయ పూజారులు గ్రామ పెద్దలు సాయంత్రం నాలుగున్నర గంటలకు పవిత్ర గోదావరి నది తీరంలో కొర్రాజు దేవుడి ప్రతిరూపమైన గొడుగుని రెండు జెండాలను గంగా స్నానం సేసి జాతర పూజారులు కొమరం ప్రసాద్,గొంది నరేంద్ర, మాధవ రావు, శ్రీ రాములు పూజలు నిర్వహించగా పెద్దలు గ్రామస్తులు మహిళలు అందరూ నదిలో మునిగి గంగా స్నానం చేసిన అనంతరం మేళతాళాలతో, డప్పు వాయిద్యాలతో ఊరేగింపుగా కొర్రాజుల గొడుగు జెండాలు వెళుతుండగా సంతానం కోరిన మహిళలు నడిచే దారిలో అడ్డంగా పడుకుని ఉండగా గొడుగులు వాటికి దాటుకుంటూ వెళ్తాయి .

## ప్రచాభేరి ముగింపు సభను జయప్రదం చేయండి

**విశాలాంధ్ర - రంపచోడవరం :** బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వేతిరేఖ కార్పొరేట్, మతోన్మాద విధానాలను ప్రజల కు ప్రచార బేరి ద్వారా గ్రామ గ్రామాన ప్రచారం చేసి ముగింపుగా రంపచోడవరం నియోజకవర్గం చింతూరులో మే 04, సిపిఎం సిపిఐ బహిరంగ సభను కార్యకర్తలు o చేయాలనీ సిపిఎం జిల్లా కార్యదర్శి, బి కిరణ్ పిలుపు నిచ్చారు. అందరు ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలపై సిపిఎం కేంద్ర కమిటీ పిలుపు మేరకు దేశవ్యాప్తంగా ఏప్రిల్ 14 నుండి 30 వరకు సిపిఎం సిపిఐ ప్రచార బేరి కార్యక్రమం గ్రామ గ్రామాన నిర్వహించడం జరిగిందని ముగింపుగా రంపచోదవరం నియోజకవర్గంలో చింతూరు సిపిఎం బృందా కారత్, సిపిఐ రావూరి వెంకయ్య, రాష్ట్ర నాయకులు జిల్లా నాయకులు పాల్గొంటున్నారని బహిరంగ సభను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల నాయకులుకుంజా, సీతారామయ్య కార్యదర్శి సిసం సురేష్, ఎర్రంశెట్టి శ్రీనివాసరావు, మొట్టమ రాజయ్య, పోడియం లక్ష్మణ పాల్గొన్నారు.

## ఘనంగా మే డే దినోత్సవాలు

**విశాలాంధ్ర - వి.ఆర్.పురం :** మండలంలో మే డే దినోత్సవాలు వాడవాడలా ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రము రేఖపల్లి జంక్షన్లోని అమరవీరుల స్థూపం వద్ద సిపిఎం సిఐటియు మండల కమిటీ ఆధ్వర్యంలో మేడే దినోత్సవ వేడుకనిర్వహించారు. ముందుగా సిపిఎం మండల కార్యదర్శి సోయం చిన్నబాబు సీఐటీయూ సహాయ కార్యదర్శి పూనం.సత్యనారాయణ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ1886 సంవత్సరంలో చికా గో నగరంలో కార్మికులు తమ హక్కుల సాధన కోసం పెద్ద ఎత్తున పోరాటం చేసి ఎనిమిది గంటల పని దినాన్ని సాధించిన రోజే మే డే అన్నారు.

# వెంకన్న ఉత్సవాల్లో గతమే ఘనం అంటున్న భక్తులు

-విద్యుత్ వెలుగుల ఏర్పాటుపై భక్తులు అసంతృప్తి
-భక్తులు ఘనం ఏర్పాట్లు శూన్యం
-నిర్వాహకులు నిర్లక్ష్యమే కారణమని ఆరోపణ

**విశాలాంధ్ర - అరకులోయ :** పర్యాటక కేంద్రమైన అరకులోయ పట్టణంలో నేటి నుంచి ప్రారంభం కానున్న శ్రీశ్రీశ్రీ వెంకటేశ్వర దేవాలయంలో గత నెల 30వ తేదీ నుండి కల్యాణ మహోత్సవాలు జరుగుతున్నాయి. ఈ కళ్యాణ ఉత్సవాల కోసం ఈ ఏడాది కొత్త ఉత్సవ కమిటీ ఏర్పాటు అయింది. రాజకీయ నాయకులు, ఉద్యోగులు, వ్యాపారులు ,స్థానిక ప్రజలతో కలిపి ఉత్సవ కమిటీ ఏర్పాటైంది. దీంతో ఈ ఏడాది కళ్యాణ మహోత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతాయని భక్తులంతా భావించారు. అయితే అందుకు విరుద్ధంగా జరుగుతుండడంతో భక్తులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. గత ఏడాది క్రితం వెంకన్న కళ్యాణ మహోత్సవాలు జరిగే రోజు భారీగా బాణసంచాలు వెలిగించేవారు. గత ఏడాది లాగానే ఈయేడాది కూడా ఎటువంటి టపాసులు శబ్దాలు వినిపించకపోవడంతో భక్తులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. అంతే కాకుండా గత ఏడాది కల్యాణ మహోత్సవాలు నిర్వహించేటప్పుడు అరకులోయ పోలీస్ స్టేషన్ నుండి సెరికల్చర్ కార్యాలయం వరకు విద్యుత్ దీపాల అలంకరణతో పాటు మధ్య మధ్యలో పెద్ద పెద్ద విద్యుత్ దీపాల దేవతామూర్తుల గుర్తుచేసే విభిన్న అందమైన విద్యుత్ కటౌట్లు దర్శనమిచ్చేవి. అయితే గత ఏడాది లాగానే ఈ ఏడాది అటువంటివి ఎక్కడ అలంకారాలు కనిపించకపోవడంతో భక్తులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. వెంకన్న కళ్యాణోత్సవాలు అంగరంగ వైభవంగా జరగవలసి ఉండగా ఉత్సవ కమిటీ నిర్లక్ష్యం వలన ఈ ఏడాది ఉత్సవాలు నిరుత్సాహంగా జరుగుతున్నాయని ఈ ప్రాంత ప్రజలు చెప్పుకుంటున్నారు. కొత్త కమిటీ ఉత్సాహంగా లేకపోవడంతో కమిటీ సభ్యులలో ఏమాత్రం అనుభవం లేని కమిటీ సభ్యులుగా నియమించడం వలన వెంకన్న కల్యాణ మహోత్సవాలు వైభవోపేతంగా జరగడం లేదని పలువురు భక్తులు విచారం వ్యక్తం చేస్తున్నారు. గతంలో వెంకన్న ఉత్సవాలపై బస్సులలో గ్రామాలలో గోడపత్రికలతో పాటు విస్తృత ప్రచారం నిర్వహించేవారు. ఈ ఏడాది ప్రచారంతోపాటు ఏర్పాటు చేయడంలో విఫలం అయ్యారని ఈ ప్రాంత వాసులు అంటున్నారు. వినోద కార్యక్రమాలు ఎంపికలో కూడా ఉత్సవ కమిటీ నిర్వాహకుల నిర్లక్ష్యం స్పష్టంగా కనిపిస్తుందని మొదటి రోజు కార్యక్రమాలే నిరాశ కలిగించే విధంగా ఉందని పలువురు చెప్పు కుంటున్నారు. ఉత్సవ కమిటీలుగా ఏర్పడి ఎక్కడికక్కడ గొప్పలు చెప్పుకోవడం కాదని వెంకన్న కల్యాణ ఉత్సాహాలు కూడా అంతే ఉత్సాహంగా జరపాలని భక్తులు అంటున్నారు. ఉత్సవ కమిటీ లో కొంతమంది సభ్యుల నిర్వహణలో నిర్వాహకం వలనే ఈ ఏడాది ఉత్సవాల్లో లోటు పాట్లు స్పష్టంగా కనిపిస్తున్నాయని భక్తులు ఆవేదన చెందుతున్నారు. ఇంకా రెండురోజు గడువు ఉండడంతో ఈ రెండు రోజు నైనా నిర్వాహకులు లోటుపాట్లు సరిదిద్దుకొని చివరి రెండు రోజులు వేడుకలునైనా ఘనంగా నిర్వహిస్తారో లేదో వేచి చూడాలని భక్తులు ముక్తకంఠంతో అంటున్నారు.

## సీఎం జగన్ తన తప్పులను కప్పిపుచ్చుకునేందుకై నారాసుర రక్త చరిత్ర

**విశాలాంధ్ర - యలమంచిలి :** నియోజకవర్గ కేంద్రమైన యలమంచిలి పట్టణంలో గల టీడీపీ కార్యాలయంలో సోమవారం జగనాసుర అక్రమ కేసులపై నిరసన తెలిపి పది తలలతో చిత్రించిన చిత్ర పటాన్ని దగ్ధం చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి తనతో ఉన్నవారిని ప్రలోభ పెట్టి తరువాత వారి చేత తన చేతికి మట్టి అంటకుండా నేరాలు చేయిస్తారని ఘాటుగా విమర్శించారు. ఓదార్పు అనే పేరుతో 2014 ఎన్నికలకు ముందు రాజకీయంగా ఎదగాలని ప్రయత్నించారని, 2019 ఎన్నికలకు వచ్చేసరికి సొంత బాబాయిని హతమార్చి మరీ తన సంకల్ప యాత్రకు నాంది పలికి తన సేవ రాజకీయాలలో ఉన్న నేర్పుని మరోసారి బయట పెట్టారని, తన స్వార్థ ప్రయోజనాల కోసం కుటుంబాన్ని సైతం బలి చేస్తాడని, వివేకానంద రెడ్డి కేసులో నిందితులే దీనికి ఉదాహరణని, మాజీ ఎంపీ పప్పల చలపతిరావు, నియోజకవర్గ ఇంఛార్జ్ ప్రగడ నాగేశ్వరరావులు అన్నారు. అనకాపల్లి జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బుద్ద నాగ జగదీశ్ మాట్లాడుతూ తొలుత సాక్షి పత్రిక వివేకానంద రెడ్డి గుండెపోటుతో మరణించారని చెప్పి తరువాత దానిని మసిపూసి మారేడు కాయ చేసి నారాసుర రక్త చరిత్ర వర్ణించి తెలుగుదేశం పార్టీపై బురదజల్లే ప్రయత్నం చేసి ఎన్నికల్లో లబ్ధి పొందారని వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో టౌన్ పార్టీ అధ్యక్షులు గొర్లె నానాజీ, సెక్రటరీ ఆడారి రమణబాబు, నియోజకవర్గ తెలుగు రైతు అధ్యక్షులు కొఠారి సాంబ శివరావు, క్లస్టర్ ఇంచార్జి ఆడారి ఆదిమూర్తి, బి.శ్రీనివాసరావు, యంగ్ర అప్పలనాయుడు, మామిడి శివ అప్పారావు, బొద్దపు రమణ, దిబ్బ పాలెం ఎంపీటీసీ నీరుకొండ నర్సింగ్ రావు, మాజీ ఎంపీటీసీ లాలం రాజు, యూనిట్ ఇంచార్జ్లు భీశెట్టి చిన్నా రావు, లాలం సురేష్, ఐటీడీపి ఇంచార్జ్ పెయ్యల రామకృష్ణ తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వీడిన హరి విజయ్ హత్య మిస్టరీ, పోలీసుల అదుపులో నిందితులు

**విశాలాంధ్ర - చోడవరం :** అనకాపల్లి జిల్లా చోడవరం మండలం గాంధీ గ్రామంలోని మారుతీ నగర్ లో ఏప్రిల్ 17 రాత్రి అత్యంత నాటకీయంగా భార్య, ఆమె హితులు చేతిలో హత్య గావింపబడిన రుద్రాక్ష హరి విజయ్ కేసును పోలీసులు ఎట్టికేలకు చేధించారు. నిందితులను అరెస్ట్ చేసి కోర్టు ఆదేశాల మేరకు సోమవారం వారిని రిమాండ్ కు తరలించినట్లు పోలీసులు తెలిపారు. పోలీసులు మీడియాకు అందించిన సమాచారం మేరకు మారుతి నగర్ లో నివాసముంటున్న సామిరెడ్డి ప్రీతి తన భర్త రుద్రాక్ష హరి విజయ్ తో నివాసిస్తు న్నారన్నారు. భార్య ప్రీతి ప్రవర్తన పై అనుమానం కలిగిన మృతుడు విజయ్ రోజూ త్రాగి వచ్చి ప్రీతీ కు వారి వెనుక ఇంటిలో మారుతీనగర్ లో వున్న ప్రణయకుమార్ తో అక్రమ సంబంధం ఉన్నట్లు మాటలతో మరియు చేతలతో మానసికంగా శారీరకంగా వేధిస్తుండే వాడన్నారు. అందువల భర్త విజయ్ బాధలు భరించలేక భర్త ను చంపి తన ప్రియుడు అయిన ప్రణయ్ తో కలసి జీవితం ను పంచుకోవాలనే ఉద్దేశ్యం తో తేది 17/18-04-2023 న రాత్రి 02.00 గంటలకు చివుకు చింత గ్రామస్థుడు ఆమె తండ్రి అయిన సమరెడ్డి శంకరరావు, ప్రీతి ప్రియుడు అయిన బలయాది సింహ సాయి ప్రణయ్, ప్రీతీ స్నేహితుడు అయిన లావేటి లలిత్ కుమార్, చోడా పల్లి గ్రామం, అచ్చుతాపురం మండలం చొడాపల్లి గ్రామం నుండి కర్రి రాము, పిట్ల కొండ రాజు ఉరఫ్ బషేర్ లు కలిసి విజయ్ ను హత్య చేశారన్నారు. ప్రీతీ ఇంటిలో భర్త విజయ్ మద్యం మత్తులో నిద్రపోతూ ఉండగా, పై ముద్దాయిలు అందరూ ఇంటిలో ఉన్న దుప్పటి, తలగడ సహాయం తో అతనిని ఊపిరి ఆడకుండా చేసి చంపివేసారని, ఆమె కారు లో తన భర్త శవాన్ని తీసుకొని పాడేరు గవర్నమెంట్ హాస్పిటల్‌కు ప్రీతి తీసుకువెళ్ళి గుండెపోటు వచ్చిందని అక్కడ చేర్పించి నట్లు చెప్పారు. కాని అప్పటికె హరి విజయ్ చనిపోయాడని అక్కడ డాక్టర్ గారు చెప్పారన్నారు. హరి విజయ్ బంధువులు అనుమానం వ్యక్తం చేయగా పాడేరు పోలీసుల, అను మానాస్పద మృతిగా కేసు దర్యాప్తు చేసినారు. ఈ కేసులో ప్రధాన ముద్దాయిలు ప్రీతి తండ్రి సమరెడ్డి శంకరరావు, పాడేరు పోలీస్ వారికి లొంగిపోయి జరిగిన నేరం గురించి తెలియజేశాడు అతను వాంగ్మూలం తో, వెంటనే హత్య కేసు గా నమోదు చేసి చోడవరం స్టేషన్ కు బదిలీ చేశారు. ఈ కేసులో చోడవరం పోలీసులు శంకర రావును, అరెస్ట్ చేసారు. రిమాండ్ కు పంపి కేసును చోడవరం పోలీస్ స్టేషన్ కు కేసు ట్రాన్సుర్ చేసారు. సి.ఐ. బి శ్రీనివాస రావు, ఇన్స్పెక్టర్ అఫ్ పోలీస్ ఆధ్వర్యంలో మృతుడు భార్య ప్రీతి, బలయాద్రి సింహ సాయి ప్రణయ్, లావేటి లలిత్ కుమార్, కర్రి రాము, పిట్ల కొండ రాజు ఏ బషేర్ లను అరెస్ట్ చేసి తేది సోమవారం రిమాండ్ కు పంపడం జరిగిందని తెలియజేశారు.